ANDHRA BHOOMI Phones: Editorial — 70883 Office — 77244
SECUNDERABAD ANDHRA PRADESH

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం Regd. A-309

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111386

ఆంధ్రభూమి చందా రేట్లు

	నేరుగా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు	రు	రు.
సంవత్సరానికి	33-00	38-00	40-00
అర్ధ సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	14-00
ఒక నెలకు	2-75	—	—

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

బ్యాలియర్ 249 కి.మీ. వరకు కి.మీ. 14	1-60
కాంట్రాక్టు 250 కి.మీ. 12 కిలోలకు ...	1-20
కంపెనీ, టెండర్లు, కోట్ నోటీసులు కి.మీ. ...	2-40
కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్లు కి.మీ. ...	1-60

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 6 : సంచిక 135 ★ సికిందరాబాద్ 17-2-1966 గురువారం ★ 6 పేజీలు : 8 పైసలు

సహకార సంఘాల సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

గుత్తపోకడలు పెరిగి పోతున్నందుకు చర్చ సమయంలో పలువురి విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 16

సహకార సంఘాల (సవరణ)బిల్లును రాష్ట్ర అసెంబ్లీ నేడు ప్రాంతీయ సంఘం నివేదించిన రూపంలో కొన్ని అధికార సవరణలతో ఆమోదించినది. ప్రతిపక్ష సవరణలన్నిటినీ సభ త్రోసిపుచ్చినది.

నేటి సంఘానికి ప్రత్యేకాధికారిని నియమించినప్పుడు ఆయన పదవీకాలాన్ని మొత్తం మీద కలిపి రెండేళ్ళ వరకు విస్తరించడానికి ప్రభుత్వానికి అధికారం కల్పించడం ముఖ్యోద్దేశం బిల్లు ప్రకారం ప్రత్యేకాధికారి పదవీకాలం పూర్తయిన వెంటనే కొత్త కమిటీని ఎన్నుకోడానికి సాధారణ సమావేశం ఏర్పాటు చేయవలసిన కార్యదర్శిరిజిస్ట్రార్ పై ఉటుంది సంఘాన్ని ఎన్నికలకు సంబంధించి వివాదాలేమైనా ఉత్పన్నమైనట్లయితే వాటిని నేట్ జడ్జిల విచారణకు పంపుతారు.

అంతేగాక తనకా న్యాయకులకు లేదా కేంద్ర తనఖాబ్యాంకుకు చేరవలసిన డబ్బు అసలు కాకట్టు పెట్టినప్పుడు ఆ బ్యాంకులు సమర్పించిన సమస్యలు నిర్ణయించి రిజిస్టర్ చేయవలసిన పత్రాన్ని రిజిస్టర్ చేయకుండా అధికారికి గమనిస్తే పంపించకట్టుయితే 1908 సంవత్సరపు భారత రిజిస్ట్రేషన్ చట్టం క్రింద అధికారులను రిజిస్టర్ చేయించవలసిన అవసరంలేదు. అయితే రిజిస్టరింగ్ అధికారి మాత్రం ఆ పత్రాన్ని సరిగ్గా చట్టంలోని 51 వ సెక్షన్ ప్రకారం ఏర్పాటుచేసిన పుస్తకంలో దాన్ని పైలుచేసి పెడతారు.

ఈ బిల్లును ప్రతిపాదిస్తూ కొత్త చట్టాన్ని అమలుపరచిన తర్వాత కలిగిన కొన్ని అనుభవాలదృష్ట్యా దానిలో కొన్ని సవరణలు అవసరమని తెలిపినట్టు మంత్రి శ్రీ కోట రామస్వామి చెప్పారు.

చర్చను ప్రారంభిస్తూ శ్రీ వి. విశ్వేశ్వరరావు సహకారరంగాన్ని మరింత వికేంద్రీకృతం చేసి కొందరి గుత్తాధిపత్యాన్ని అంతమొందించడానికి, అక్రమ చర్యలను నిర్మూలించడానికి ఇతోధికప్రయత్నం జరగాలనిఅన్నారు తక్కువ పీరుకూలు ఇతర వ్యవసాయ రుణాలుఇచ్చే బాధ్యతలను ఆటు ప్రాథమిక సంఘాలకు ఇటు భూమి తనఖా బ్యాంకులకు కూడాఇవ్వడం సౌచిత్యం అర్థంకాలేదని ఆయన అన్నారు. సహకార నియంత్రణ బిల్లులు పనిచేస్తున్న విధానాన్ని కూడా ఆయన విమర్శించారు.

శ్రీ ఎన్. మోహనరావు సహకార సంఘాలకు ఇచ్చినవిధులలో అధికభాగం దుర్వినియోగం అవుతున్నాయని, ప్రత్యేకించి వరంగల్ జిల్లాలో ఇలాగే జరుగుతున్నదని అన్నారు.

శ్రీ రాజగోపాలనాయుడు (స్వతంత్ర) సహకార సంఘాలు ధన దుర్వినియోగానికి సాధనాలుగా తయారవుతున్నాయని అన్నారు. భారీ పోర్టు క్రింద ఉన్న సహకార సంఘాలపై కొంత మంది ధనికులు, స్వార్థపరులు పెత్తనం చలాయిస్తున్నారన్నారు

సహకార సిబ్బందిలో సహకార భావం శూన్యం

శ్రీ పూళ్ళ మల్లయ్య (కమ్యూ) సహకార శాఖ సిబ్బందిలో సహకార భావం శూన్యమని, వారు ధనిక పెత్తందార్ల చేతులలో కీలుబొమ్మలుగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

శ్రీ చావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) గుత్తాపోకడలను నిర్మూలించడానికి ఉద్దేశించిన సహకారోద్యమం అందుకు పూర్తిగా విరుద్ధమైన పనులకు దారితీస్తున్నదని అన్నారు. తూర్పు గోదావరి టూస్టేట్ సహకార సంఘంలో కొలామంది టూస్టేట్ సభ్యులే కాదని అయన అన్నారు. గుంటూరు సహకార భూమితనఖా బ్యాంకుకు రెండు లోపులుగా విభజించడాన్ని ఆయన విమర్శించారు.

శ్రీ కె. గోవిందరావు (కమ్యూ) సహకారసంఘాల ఎన్నికలలో రహస్యబాలెటింగ్ పద్ధతిని అమలు పరచాలన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. వెంకటేశ్వర్లు రహస్య బాలెటింగ్ పద్ధతిని భారీ సంఘాలకుకూడా వర్తింపచేయాలన్నారు.

చర్చకు సమాధానమిస్తూ మంత్రి వాగార్థుసహకార్ ప్రాంత రైతుల అవసరాలు తీర్చడానికి గుంటూరు బ్యాంకును రెండుగా విభజించారని అన్నారు.

పాలనా సంస్కరణల కమిటి చైర్మన్ హోదా పెంచే సూచన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 16 (పి టి.ఐ)

పరిపాలనా సంస్కరణల కమిషన్ సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని హోమ్‌మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోక్‌సభలో చెప్పారు.

మంత్రివర్గంలో ప్రధాని తర్వాత ఉండే హోదా తనకు కావాలని ఈ కమిషన్ అధ్యక్షుడు (మొరార్జీదేశాయ్) తనకు కావాలని కోరినమాట నిజమేనా అని శ్రీ కమలేష్ పట్నాయక్ ప్రభృతులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా చెప్పారు.

"కమిషన్ నిర్వహించవలసిన బాధ్యతల విషయంలో ఈ ప్రస్తావన వచ్చిన దా"ని ఆయన వివరించారు

ప్రధాని తర్వాత ఉండేవారు కాబట్టి లేదనీ తన విధుల నిర్వహణకు తగిన హోదా ఇవ్వాలనే వైఖరిని హోమ్ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ జె. యల్. దోషీ అంతకుముందు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

గోదావరి బ్యారేజీపై మిత్రా కమిటీ సిఫార్సులఆమోదం

కేంద్రమంత్రి ఫక్రుద్దీన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (పిటిఐ)

ధవళేశ్వరంవద్ద గోదావరిపై బ్యారేజీ నిర్మించే విషయంలో మిత్రాకమిటీచేసిన సిఫార్సులను కేంద్రం ఆమోదించినట్టు ఆరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అహ్మద్ నేడు రాజ్యసభలో తెలిపారు

శ్రీ డి. సెంగారి ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఆయన పైవిషయం తెలిపారు.

మిత్రా కమిటీ సిఫార్సులను అమలు పరచడానికి గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంపదం పంపడం జరిగినదనికూడా ఆయన చెప్పారు.

కచ్ ట్రిబ్యునల్ సమావేశం

జెనీవా ఫిబ్రవరి 16 (రాయిటర్)

కచ్ ట్రిబ్యునల్ నేడు కూడా సమావేశమై భారత-పాకిస్తాన్ వాదాలను పరిశీలించడంలో అనుసరించవలసిన విధానంపై చర్చించారు.

నేటి సమావేశ వివరాలను వెల్లడించడానికి అధికారులు నిరాకరించారు.

అనుకూల పరిస్థితులు ఏర్పడితే చైనాతో చర్చలకు సిద్ధమే

లోక్‌సభలో ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (యు.ఎన్ ఐ)

అనుకూల పరిస్థితులు ఏర్పడినట్టయితే చైనాతోనేగాదు మరెవ్వరితోనైనా చర్చలకు ఇండియా సిద్ధమేనని ప్రధాని ఇందిరాగాంధీ నేడు లోకసభలో ప్రకటించారు.

మన పొక్కులను వదులుకోవడం ద్వారానే చర్చలు జరపడానికి అవకాశం మున్నట్టయితే చర్చలే వద్దని ఆమె అన్నారు.

భారత-చైనా సరిహద్దు పరిస్థితిపై రక్షణ మంత్రి శ్రీ చవాన్ ఒక ప్రకటన చేసిన తర్వాత శ్రీ హేమేంద్రనాథ్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆమె అలా అన్నారు.

చైనాతో చర్చలు జరపడానికి సిద్ధమేనని శ్రీమతి ఇందిరాగాంధీ ఇటీవలచేసిన ఒక ప్రకటనను గురించి ప్రస్తావిస్తూ శ్రీ జరుగా కొలంబో ప్రతిపాదనలను యథాతథంగా అంగీకరించేవరకు చైనాతో చర్చలు జరిపే ప్రసక్తిలేదని స్వర్గీయ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి ఇచ్చిన హామీలకు తిలోదకాలిచ్చినట్లేనా అని ప్రశ్నించారు.

అటువంటి రీతి కాదని, కామన్వెల్త్ దేశాల్లో అనుకూల పరిస్థితులు ఏర్పడినట్టయితే చైనాతో కాని, మరెవరితోనే కాని చర్చలకు సిద్ధమని మాత్రమేనని ఆమె అన్నారు.

భారత చైనాల మధ్య చర్చలు ప్రారంభించవలసిన అవసరం ఉన్నదా అని ప్రశ్నించగా ఎవరైనా యుద్ధాలు జరపుకున్నా లేదా జరపుకున్నా మరెవరికో తప్పనిసరి అయితే చర్చలే వద్దని ఆమె అన్నారు.

మద్యనిషేధశాఖ ఉద్యోగులపట్ల అన్యాయం

అసెంబ్లీలో కొండయ్య ఫిర్యాదు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 16

నేడు అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నోత్తరాలు పూర్తి అయిన తర్వాత కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ధర్మభిక్షం ఒకపోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రవర్తనపై పలు ప్రశ్నలు ప్రస్తావన తెచ్చారు.

ఈ నెల 7వ తారీఖు ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి వెళ్ళుతుండగా ట్రోవలో పోలీసుశాఖలోనున్న కమ్యూనిస్టు డిప్యూటీ శ్రీ ఎస్.ఆర్. కాట్టు ఎదురు పడగా తాను ఆయనకు నమస్కరించగా కమ్యూనిస్టు డిప్యూటీ పలకనున్న ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ తనను దూషించినట్టు శ్రీ ధర్మభిక్షం స్పీకర్ కు తెలియచేసారు.

ఈ అంశంపై ఒక తీర్మానం తమకు పంపవలసిందని స్పీకర్ శ్రీ బి.వి.మత్యారెడ్డి కమ్యూనిస్టు మిత్రులకు తెలిపారు. తర్వాత ఆ విషయాన్ని పరిశీలించగలమని ఆయన అన్నారు.

అధికార దుర్వినియోగం జరిగినట్టు సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (యు.ఎన్.ఐ)

రక్షణ నిబంధనలలోని 80 (1) క్రింద ప్రభుత్వం కేరళ కిరోసిన్ డ్యాబోరమ్మదు శ్రీ జి. నిజాలింగప్పకు విరుద్ధంచేయడంలో ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేసినదని సుప్రీంకోర్టు నేడు తీర్పుచెప్పినది.

డ్యాబోరమ్మదిని నిర్వహించడం తెల్లదని ప్రభుత్వం తనకు దక్షమైనఅధికారాలను దుర్వినియోగం చేసినట్టయినదని సుప్రీంకోర్టు పేర్కొన్నది

ఫిబ్రవరి 11వ తేదీన శ్రీనిజాలింగం అప్పీలు పరిశీలనకువచ్చినది డిక్రీమ్యాను విడుదలచెయ్యాలని అరోపిత కోర్టు ఆదేశాలు ఇచ్చినది.

సేవల ఉపసంహరణ రాజ్యాంగసమ్మతమేనా?

లోక్‌సభలో తర్జన భర్జనలు: సమస్యను కోర్టు పరిష్కరించ వలసినదేనని స్పీకర్ రూలింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16పిటిఐ

తాష్కెంట్ ప్రకటనపై లోకసభ నేడు చర్చ ప్రారంభించినది ముందుగా రాజ్యాంగాన్ని సవరించకుండానే సభ యీ ప్రకటనను ఆమోదించవచ్చునే ఎనా పరిష్కారం కాలేదు.

తాష్కెంట్ చర్చల ప్రారంభంలో స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి సేనల ప్రకటన దృష్ట్యా యీ ప్రకటనను పరిశీలించవలసినదిగా పిజ్జప్తి చేస్తూ విదేశ వ్యవహారాలమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ చర్చను ప్రారంభించారు అనిధగా పరిశీలన జరిగినపక్షంలో స్వర్గీయ లాల్ బహదూర్ వాంచించిన అన్ని ప్రధానాంశాలను యీ ప్రకటనలో పొందు పరచడం జరిగినదని గమనించగలం ఇంతకు పూర్వం- భారత-పాక్ సంబంధాలలోని చేదు పూరిత వాతావరణం యీ ప్రకటన ఫలితంగా మారినది. ఉభయదేశాల మధ్య సంబంధాలు మెరుగు పరుచుకొనడానికి అవకాశం కల్పిస్తున్నదని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

భారతదేశంలో అంతర్భాగమైన కాశ్మీర్, టిబెట్, యూరి, పూంచ్ వగైరాల్ ప్రాంతాల నుండి మన సైన్యాలను ఉపసంహరించుకోవడానికి కాజ్యాంగాన్ని సవరించ నవసరం లేదా అంటూ అనవసరమైన నమస్యను లేవదీశారు.

ఈ సమస్యపై మూడు అరగంటలు నేడు జరిగిన వాదోపవాదాలను విన్న అనంతరం, ఈ విధమైన రాజ్యాంగ సమస్యలను న్యాయస్థానాలే పరిష్కరించాలంటూ స్పీకర్ శ్రీ హుకుమ్‌సింగ్ రూలింగ్ ఇచ్చారు

తాష్కెంట్ ప్రకటనలో సేనల (మిగతా రేవు పేజీలో)

అందరి సహకారంతో పంజాబీసుబా సమస్య పరిష్కారానికి కృషి

వర్కింగ్ కమిటీ సంఘ యత్నాలపై నందా ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

అందరి సహకారం ముమ్మరభావం లభించే రీతిలో పంజాబీ సుబా సమస్యను పరిష్కరించడానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఉప సంఘం కృషి ప్రారంభించినదని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు తెలిపారు.

పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

పంజాబీ సుబా సమస్యను పరిశీలించడానికివచ్చినపనిమంత్రివర్గఉపసంఘాన్ని ఇప్పుడు పునర్వ్యవస్థీకరించవచ్చునికార్యవర్గంలోని కొందరు సభ్యులు అన్నారు.

గాన్ని సవరించ నవసరం లేదా అంటూ అనవసరమైన సమస్యను లేవదీశారు.

ఈ సమస్యపై మూడు అరగంటలు నేడు జరిగిన వాదోపవాదాలను విన్న అనంతరం, ఈ విధమైన రాజ్యాంగ సమస్యలను న్యాయస్థానాలే పరిష్కరించాలంటూ స్పీకర్ శ్రీ హుకుమ్‌సింగ్ రూలింగ్ ఇచ్చారు

తాష్కెంట్ ప్రకటనలో సేనల (మిగతా రేవు పేజీలో)

న్యాయమూర్తులఉద్యోగ స్థితిగతులపై కేంద్ర హోమ్ మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

న్యాయ యంత్రాంగానికి సంబంధించిన కొన్ని విషయాలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడా చర్చలు జరుపుతున్నట్టు హోమ్ మంత్రి శ్రీ జి.ఎల్. నందా నేడు లోక్ సభలో వెల్లడించారు.

న్యాయమూర్తుల సంఘం చేసిన విజ్ఞప్తులపై ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ నందా పైవిధంగా చెప్పారు.

పరిస్థితిని సమగ్రంగా పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు అంతకుమించి ఆయన వివరాలను వెల్లడించలేదు.

హైకోర్టు న్యాయమూర్తుల ఉద్యోగ స్థితిగతులకు సంబంధించి కమిటి చేసిన సిఫార్సులను ప్రభుత్వం త్రోసిపేసినగా, అని శ్రీ వారియర్ హోమ్ మంత్రిని ప్రశ్నించారు.

ప్రభుత్వం వాటిని పరిశీలించినదని, అవి అవరదారికాబట్టి ఉద్యోగం కాదని ప్రభుత్వం భావించిందని హోమ్ మంత్రి సమాధానం ఇచ్చారు.

హోదాపై విషయంలో హైకోర్టుజడ్జీల మూర్తులకు మంత్రుల ప్రతిపత్తిని ఇవ్వాలన్నది కమిటీ సిఫార్సులలో ఒకటి. ప్రభుత్వం దీనిని జాగ్రత్తగా పరిశీలించి ప్రస్తుత పద్ధతులను మార్చరాదని నిశ్చయించింది.

కమిటి సిఫార్సులు 1968 నాటివనీ, అప్పటినుండి సంభవించిన అనేక పరిణామాలను దృష్టిలో పెట్టుకుని పరిస్థితిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ శ్రీ నందా చెప్పారు.

సబ్ ఇనస్పెక్టర్‌పై అసెంబ్లీలో సభ్యుని ఫిర్యాదు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 16

నేడు అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నోత్తరాలు పూర్తి అయిన తర్వాత కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ధర్మభిక్షం ఒకపోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రవర్తనపై పలు ప్రశ్నలు ప్రస్తావన తెచ్చారు.

ఈ నెల 7వ తారీఖు ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి వెళ్ళుతుండగా ట్రోవలో పోలీసుశాఖలోనున్న కమ్యూనిస్టు డిప్యూటీ శ్రీ ఎస్.ఆర్. కాట్టు ఎదురు పడగా తాను ఆయనకు నమస్కరించగా కమ్యూనిస్టు డిప్యూటీ పలకనున్న ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ తనను దూషించినట్టు శ్రీ ధర్మభిక్షం స్పీకర్ కు తెలియచేసారు.

ఈ అంశంపై ఒక తీర్మానం తమకు పంపవలసిందని స్పీకర్ శ్రీ బి.వి.మత్యారెడ్డి సభ్యులకు తెలిపారు. తర్వాత ఆ విషయాన్ని పరిశీలించగలమని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్ పి.ఎస్.పి కార్యకర్తలకు శిక్షలు

భోపాల్ ఫిబ్రవరి 16 పి టి ఐ

మధ్యప్రదేశ్ అసెంబ్లీ గేటు వద్ద ఆహార సమస్యపై ప్రదర్శనలు జరిపిన 22 మంది ప్రజాసోషలిస్టుకార్యకర్తలను పోలీసులు అరెస్టుచేసారు. వీరిలో ఆరుగురు కాపు సభ్యులు కూడా ఉన్నారు వీరందరికీ నేడు రోజుల జైలుశిక్ష విధించారు.

ఆహార ప్రదర్శకులపై పోలీసు కాల్పులతో ఒకనికి గాయాలు

కలకత్తా, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

24పరగణాల జిల్లాలో ఆహార సమస్యపై ఆందోళన జరుపుతున్న సుమారు 2వేల మంది హింసాకాండకు తలపడగా పోలీసులు జరిపిన కాల్పులలో ఒకనికి గాయాలు తగిలాయని ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

బసీర్ హాట్ సబ్‌డివిజనల్ కోర్టు వద్ద "నియంత్రణ గోదాములు, సరసమైన ధరలకు" సమకూర్చమని ప్రదర్శకులు కోరారు. ప్రదర్శకులు పోలీసులపై రాళ్ళు విసరారని పత్రికలలో పేర్కొన్నారు.

అణుశక్తి సంస్థతాత్కాలిక డైరెక్టర్‌గా డాక్టర్ సేత్నా నియామకం

బొంబాయి ఫిబ్రవరి 16 (యు.ఎన్.ఐ)

ట్రాంబేలోని అణుశక్తిసంస్థకు తాత్కాలిక డైరెక్టర్‌గా డాక్టర్ హెచ్ ఎన్ సేత్నా నియమితులైనట్టునేడు అధికారప్రకటన వెలువడినది.

డాక్టర్ సేత్నా ఇంతవరకు ట్రాంబేలోని అణుశక్తిసంస్థకు డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు అయన అణుశక్తికమిషన్‌లో ఎక్స్ అఫిషియో సభ్యుడుగా వ్యవహరిస్తారు.

ధరల అదుపుదలకు ప్రజాసహకారం

కేంద్ర ఆర్థికమంత్రి అభ్యర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

ధరల్ని అదుపులో పెట్టడానికి ఏం చేయాలో పరిశీలించగలనని ఆర్థికమంత్రి శ్రీ టి.టి.కృష్ణమాచారి నేడు రాజ్యసభలో అన్నారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఇటీవల ప్రకటించిన కరువు భత్యం హెచ్చింపు జాలదని సభ్యులు తీసిన విమర్శలకు జవాబు చెబుతూ బ్లాక్ మార్కెటింగ్ ను నిరోధించడానికి వీలైనంత ఎక్కువగా కృషిచేస్తున్నదని ఇంతటి విశాలమైన దేశంలో ఈ పని ఒక్క శాసన నిబంధనల వల్లనే సాధ్యంకాదని. ప్రజలు సహకరిస్తే బ్లాక్ మార్కెటింగ్ పోతుందని కేంద్ర ఆర్థికమంత్రి అన్నారు.

కరువుభత్యంలో హెచ్చింపు కూడా వర్తం 1000 రూపాయలు 2250 రూపాయలకు మధ్య వేతనాలుగల అధికారులకు కూడా వర్తింపజేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందనికూడా ఆయన తెలియజేశారు.

అల్పాదాయ వర్గాలవారికి సహాయం కలిగిన్న ఫిర్యాదు విషయంలో ఎవరు సలహాలిచ్చినా ప్రభుత్వం పరిశీలించగలదని అలాగు కరువు భత్యాన్నే రద్దుచేసి జీవనవ్యయంలో పెరుగుదలకు పరిహారం కల్పించే మార్గాలనుగురించి ఆలోచించగలమని ఆయన ప్రకటించారు.

ధరల పెరుగుదల ప్రభావాన్ని పూర్తిగా తొలగించడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం ఎందుకు చేయకూడదు అని జనసంఘం సభ్యుడు శ్రీ ఎల్.కె.వాజపేయి ప్రశ్నించారు.

ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకోసం డబ్బు ఖర్చుపెట్టవలసిఉందని అయినా కరువుభత్యం ప్రభావం పెరుగకుండా చేయడానికి ఇతర మార్గాలు ఆలోచిస్తున్నట్టు మంత్రి సమాధానం చెప్పారు.

కైరా సత్యాగ్రహం ఉధృతంగా భారత-పాకిస్తాన్ ఘర్షణను పురస్కరించుకొని కొన్ని రోజులు ఆర్థిక సహాయం నిలిపివేయడంవల్లనూ, గత సంవత్సరం వచ్చిన కరువు వల్లనూ దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక క్లిష్టతను గూర్చి ఆయన వివరించారు.

సరిపోని సహాయంచేయడంవల్ల అల్పాదాయవర్గాలవారి జీవనపరిమాణం పడిపోవడంలేదాని శ్రీ అర్జున్ అరోరా ప్రశ్నించారు.

శ్రీ కా దరి: అది నిజమేకావచ్చు కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కొంతవరకైనా రక్షణ కల్పించడంజరిగింది. ధరలలో పెరుగుదల అనేక ఇతరవర్గాలకు కూడా బాధాకరమైన సమస్యగాఉంది.

పెయ్యి ఆపైన జీతాలుగల అధికారుల కరువు భత్యం హెచ్చింపు పరిశీలనలోఉంటే 2250 రూపాయలు ఆపైన వేతనాలు పొందుతున్న కాయింట్ సెక్రటరీల వేతనాలు పెంచాలిందేచేత? అని శ్రీ సి డి పాండే ప్రశ్నించారు.

వీరివిషయం పంచేయాలో ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మాత్రమే మంత్రి బాబు చెప్పారు

శ్రీ అక్బర్ అలీఖాన్ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల కరువు భత్యాల వ్యత్యాసం గురించి ప్రశ్నించగా ప్రభుత్వం ఉద్యోగుల మధ్య విచక్షణ పాటించడంలేదని. ఇక మీద ప్రభుత్వోద్యోగులు ఉద్యోగులు కాని వారి మధ్య ప్రభుత్వంవిచక్షణ పాటిస్తున్నదనికూడా అలోచించవచ్చునని మంత్రి అన్నారు.

ధరల పెరుగుతున్న బ్లాక్ మార్కెటీర్లపై ఫిబ్రవరిలో ఎందుకు దాడులు జరగలేదని శ్రీ దారియా ప్రశ్నించగా ఇంతటి విశాలమైన దేశంలో పట్టణాల నుండి పల్లెటూళ్ళ దాకా చట్టాలను అమలు పరచడం వల్ల మాత్రమే ఈ కార్యం సాధ్యంకాదనీ అందుకు ప్రజల సహకారం అవసరమని మంత్రిఅన్నారు.

ఆర్థిక సహకారంపై ఢిల్లీలో హంఫ్రీ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

ఉభయ దేశాలకూ సంబంధంగల సమస్యలను ముఖ్యంగా పైకా పాక్రమ్యాన్ని విస్తరణ కాంక్ష గురించీ, భారత ఉపఖండానికి సంబంధించిన ఇతర సమస్యలను గురించీ భారత పాయకులంతో కలసి పరిశీలించగలనని అమెరికా ఉపాధ్యక్షుడు హెచ్.డబ్ల్యూ. హంఫ్రీ నేడు ఇక్కడ అన్నారు.

అసియా కాన్ఫరెన్స్ వర్యకులతో కాగంగా నేడు ఇక్కడకు రాగానే పాలం విమానాశ్రయం వద్ద పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

నియమాన్ సమస్యపై చర్చలు జరపడానికి కాము రాలేదనీ, అయితే ఢిల్లీ చర్చలలో అంతర్జాతీయ పరిస్థితిని సమీక్షించడం జరుగుతుందనీ ఆయన చెప్పారు.

ఆయన రెండురోజులపాటు ఇక్కడ ఉంటారు. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌తో సోవియట్ సమీరు 45 నిమిషాలపాటు ఆయన సమావేశమైనారు.

జాన్సన్ ప్రత్యేక ప్రతినిధి హారిమన్ కూడా ఆయనవెంట ఉన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో ఆయన రేపు రెండుపార్లు సమావేశమవుతారు. హంఫ్రీ గౌరవార్థం ఆమె రేపు విందు ఏర్పాటు చేస్తున్నారు. ఆయన ఇక్కడినుండి రేపు మనిలా వెళతారు.

రక్షణమంత్రి శ్రీ చవాన్, హోంశాఖ, ఆర్థిక, ప్లానింగ్ మంత్రులతో కూడా ఆయన చర్చలు జరుపుతారు.

వియత్నామ్‌లో పోరాటాన్ని విరమింప చేయడంలో ఇండియా సహాయాన్ని ఆయనకోరవచ్చని అభిజ్ఞవర్గాలు వారు విశ్వసిస్తున్నారు.

భారతదేశానికి ఆర్థిక సహాయం అందజేసే విషయంపైకూడా ఆయనచర్చలు జరపవచ్చు.

"కేరళ ప్రజలను శిక్షిస్తున్నారనడం నిరాధారం"

రాజ్యసభలో సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (పి. టి. ఐ)

గత ఎన్నికలలో కాంగ్రెస్ అభిమానులకు పన్నులు పెంచుట వంటివి చేయలేదు కాబట్టి కేరళ ప్రజలను శిక్షించడానికి కాంగ్రెస్ యత్నిస్తున్నదనే అరోపణ పూర్తిగా నిరాధారమైనదని కేంద్ర ఆహారమంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో ఖండించారు.

ఆహార సమస్యతో లాభపడినవారు లేరనీ శ్రీ వాజపేయి ప్రస్తావించినట్టు సమాధానమిస్తూ ఆయన అన్నారు.

ఆహార మండలాలను రద్దు చేయాలా ఉంచాలా, లేకపోతే పరిపాటుచేయాలా అనే విషయాన్ని పరిశీలించడానికి వివిధ రంగాలవారిని నియమించినట్టు ఆయన మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

హంఫ్రీ విందుకు హాజరు కారాదని ప్రతిపక్ష సభ్యుల నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (పి టి ఐ)

రాజ్యాంగ చైర్మన్ లోకసభ స్పీకర్ కలసి అమెరికా ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ కి రేపు ఇవ్వనున్న విందుకు హాజరుకారాదని కమ్యూనిస్టులతో సహా కొంత మంది ప్రతిపక్ష సభ్యులు నిర్ణయించారు. వియత్నామ్‌లో అమెరికా విధానాలపట్ల విరసనగా యీ నిర్ణయం చేసికొన్నట్టు వారు ప్రకటించారు.

"కేరళ ప్రజలను శిక్షిస్తున్నారనడం నిరాధారం"

రాజ్యసభలో సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (పి. టి. ఐ)

గత ఎన్నికలలో కాంగ్రెస్ అభిమానులకు పన్నులు పెంచుట వంటివి చేయలేదు కాబట్టి కేరళ ప్రజలను శిక్షించడానికి కాంగ్రెస్ యత్నిస్తున్నదనే అరోపణ పూర్తిగా నిరాధారమైనదని కేంద్ర ఆహారమంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో ఖండించారు.

ఆహార సమస్యతో లాభపడినవారు లేరనీ శ్రీ వాజపేయి ప్రస్తావించినట్టు సమాధానమిస్తూ ఆయన అన్నారు.

ఆహార మండలాలను రద్దు చేయాలా ఉంచాలా, లేకపోతే పరిపాటుచేయాలా అనే విషయాన్ని పరిశీలించడానికి వివిధ రంగాలవారిని నియమించినట్టు ఆయన మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

రాజ్యసభకు రాష్ట్రంనుండి పోటీచేసే ఐదుగురు కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (పి. టి. ఐ)

రాష్ట్ర అసెంబ్లీ నుండి రాజ్యసభకు పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థులను ప్రదేశ్ ఎన్నికల సంఘం నేడు నిర్ణయించినది.

వారి పేర్లివి: కేంద్రరక్షణామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ కోట పున్నయ్య, శ్రీ అక్బర్ అలీఖాన్, శ్రీ ఆర్. సి. నాగిరెడ్డి, శ్రీ పూర్ణమల్లి కాన్యుడు.

మొత్తం ఆరు స్థానాలలోనూ ఐదింటి

పంచాంగం

గురువారం, ఫిబ్రవరి-17

స్వస్తిశ్రీ శాలివాహన విశ్వావసు నామ సంవత్సర మాఘకృష్ణ ద్వాదశి ఉదయం గం 9-15 నిముల వరకు తదుపరి త్రయోదశి ఉత్తరాషాఢ దివా రాత్రములు పూర్తి. వర్జ్యం మధ్యాహ్నం గం 1-11 నిముల నుండి గం 2-6వ నిముల వరకు.

ఉదయము ఏ కొత్త ప్రయత్నములకూ శుభము కాదు. ప్రయాణములు ఉద్యోగ ప్రయత్నములు. వ్యాపారపు ఒప్పందములు మానుకొనుటయే మంచిది.

మధ్యాహ్నం పాయసాదియమములు బహిరంగసభలకూ, స్పెక్యులేషన్‌కూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ బంధుమిత్రులనుండి సహాయాపేక్షకూ అనుకూలము.

వ్యాపారరంగం:- పెండి మాసెలు, మాకెగీ-జలు, స్టాకులూ, షేర్లు దర హెచ్చుమా. బంగారము ప్రతి తనవారి యథాతథముగా నుండును.

ఆంధ్ర భూమి

గురువారం, 17 ఫిబ్రవరి 66

రైల్వే బడ్జెటు

రైల్వే బడ్జెటును ప్రతిపాదిస్తూ శ్రీ ఎస్. కె. పాటిల్ గుమ్మరించిన గణాంక వివరాలను, ఆదాయ, వ్యయ అంచనాలనూ శ్రద్ధగా గమనిస్తే, చెప్పుకోదగిన మార్పులేవీ కనబడవు. ఉన్న పరిస్థితిలో, పరిధిలో, ఒడిదుడుకులు లేని బడ్జెటును ఆయన తయారు చేశారు. మన రైల్వేల ఆర్థిక ప్రాతిపదిక పటిష్టంగానే ఉన్నది. అంతవరకూ సందేహం లేదు. ఆర్థికంగా కొన్ని వత్తిడులకు లోనవుతున్నదని కొద్దిమంది విమర్శకులు అంటున్నప్పటికీ, అవి గణనీయమైనవికావు. అందోళన కలిగించేవి అంతకన్నా కావు; గడచిన సంవత్సరంలో జాతీయ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం ప్రవేశించినా దాని ప్రభావం రైల్వే ఆదాయంపైన పడలేదు. అదిమాత్రం పెరుగుదల మార్గంలోనే నడిచింది.

ఐతే-భారీయెత్తున కొత్త నిర్మాణ కార్యక్రమాలను చేపట్టడానికి అవకాశమిచ్చే ఆర్థిక స్తోమతమాత్రం లేదు ఇదివరకే ప్రారంభించిన నిర్మాణాలను పూర్తిచేయడంతప్ప కొత్త పథకాలకు తావులేదు నిర్వహణ ఖర్చులు పెరిగిపోయాయిని శ్రీ పాటిల్ అంటున్నారు. బొగ్గు, డీసెల్ ఆయిల్ ధరలు పెరగడమే కాక, సిబ్బందికి యిచ్చే, ఇవ్వబోయే అలవెన్సుల ఖర్చు కూడా ఎక్కువైంది కనక. ఆర్థికంగా వెసులుబాటు తక్కువైంది. జనరల్ రెవెన్యూ భాతాకు చెల్లించవలసిన డివిడెంటు భాతం కూడా పెంచవలసి వచ్చింది.

అందువల్ల ఆదాయాన్ని స్వల్పంగా ఎక్కువ చేసుకోవాలి. ఎలాగ? జనరల్ ఎన్నికలు దగ్గరపడుతున్న సమయమిది ఈ తరుణంలో ప్రయాణికుల చార్జీలు పెంచడం రాజకీయంగా పాలకవర్గానికి వాంఛనీయం కాదు చార్జీలు యిప్పటికే సామాన్యుడికి తలకు మించిన భారంగా ఉన్నాయి. ఈసారికి కనికరించి వదలివేయడం యుక్తమని శ్రీ పాటిల్‌కు తలుసు. అంతేకాక, ప్రయాణికులలో సద్భావం కలిగించడానికి కొన్నిరకాల సీజన్ టికెట్ల రేట్లను తగ్గిస్తూ సవరణలు చేశారు తత్ఫలితంగా రైల్వేలు పోగొట్టుకునే ఆదాయం స్వల్పం. ప్రయాణికులకు లభించే సహాయం కూడా స్వల్పం ఐతేనేంగాక. అటు వంటి చిట్కాలవల్ల ప్రచార ప్రయోజనం కొంతఉంటుంది. ఇవన్నీ లోతుగా ఎవరాలోచిస్తారు? ఎక్కడో ఏదో చార్జీ తగ్గిందని ఒక సంతృప్తి; ప్రయాణపు రేట్లు పెరగలేదని మరొక సంతృప్తి;- ఆ రెండూ చాలవా?

ప్రయాణికుల జోలికి పోకండా కొన్ని రకాల సరుకు రవాణాపై 3 శాతం సర్చార్జి విధించారు. సామాన్యుడిని అది బాధించదు. వినియోగ వస్తువుల రవాణా రేట్లు కొన్ని తగ్గించారు ఈ సర్దుబాట్లన్నింటివల్లా పరిస్థితి యథాతథంగా ఉంటుంది. సామాన్యుడికి సహాయమూ లేదు, భారమూ లేదు

పోగా స్థూల దృష్టికి గోచరించని మరికొన్ని సర్దుబాట్లు న్నాయి. ప్రయాణికుల కంటె సరకుల రవాణాకు రైల్వేశాఖ ఎక్కువప్రాముఖ్యమిస్తుంది. అది సహజం ఎందువల్లనంటే. ప్రయాణికుల ద్వారా వచ్చే ఆదాయం కన్న సరుకుల రవాణా ఆదాయం రెట్టింపు పైగా ఉంటుంది. సరుకుల రవాణా సక్రమంగా జరగనివాడు సంఘం యిబ్బందిపడేమాట వాస్తవమే. ఆర్థిక ప్రగతి కృషికి రైల్వేలు జీవనాడుల వంటివి. ఇండియా-పాకిస్తాన్ యుద్ధ సమయంలో రైల్వేలపై విపరీతమైన భారం పడింది అదేవిధంగా కేరళలో ఆహార సమస్య తీసుకుందాము. వివిధ రాష్ట్రాలనుండి కేరళకు అతి త్వరితంగా బియ్యం చేరాలంటే రైల్వేశాఖ సహకారం లేనిదే అసాధ్యమవుతుంది. రోడ్డు రవాణా క్రమ్రంగా అభివృద్ధి అవుతున్నప్పటికీ, అత్యవసర పరిస్థితిలో భారీ బాధ్యతను నిర్వహించగలిగే స్థాయి కి రాలేదు.

రైల్వేశాఖ పాలసీని శ్రద్ధగా గమనిస్తే, వ్యాగన్లూ, రైలు పెట్టెలూ, ఇంజన్లూ, యితర పరికరాలూ — మొదలైనవాటి ఉత్పత్తికి అత్యధిక ప్రాముఖ్యం యిస్తున్నది ఆ కార్యక్రమం అతి ప్రధానమైనది; అవశ్యం జరగవలసినది దానిగురించి భిన్నాభిప్రాయాలు ఉండడానికి వీలు లేదు. శ్లాఘనీయమైన కృషి జరుగుతున్నదనడంలో సందేహం లేదు.

అటు తర్వాత సరుకు రవాణాకు ప్రాముఖ్యం యివ్వడంకూడా చాలా అవసరం దేశవ్యాప్తంగా అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికా పథకాలకు రైల్వేల సహకారం ఉండితీరాలి లేకపోతే కృషి స్తంభించిపోతుంది. ఆ విషయంలో రైల్వేలు తమ బాధ్యతను చాలావరకూ విజయవంతంగా నిర్వహిస్తున్నాయి ఉన్న వనరులలోనే స్వల్ప కాలంలో ఘనమైన అభివృద్ధి సాధించి జాతీయ పునర్నిర్మాణానికి తోడ్పడుతున్నాయి; ఆ సత్యాన్ని అంగీకరించి రైల్వేశాఖ కృషిని ప్రశంసించి తీరాలి.

ఐతే-ఒక్క విషయంలో మాత్రం రైల్వేశాఖ కృషి అసంతృప్తికరంగానే కాక, నిస్పృహ కలిగించే రీతిలో ఉండడం విచారకరం అన్ని అభివృద్ధి కార్యక్రమాలూ దేనికి? సామాన్య మానవుడు సుఖపడడం కోసం కదా! ఇంజన్లు వ్యాగన్లు మొదలైనవాటి ఉత్పత్తి ఎంత మనంగాఉన్నా, సరుకుల రవాణా

పరిశీలనార్థం అసెంబ్లీ పంపిన అంశాలపైనే ప్రాంతీయ సంఘం సిఫార్సులపై సభలో చర్చ

స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి రూలింగ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం చేసిన సిఫార్సులలో సవరణబిల్లు ముసాయిదాలోని అంశాలపై చేసిన సిఫార్సులను మాత్రమే శాసనసభ పరిశీలనకు స్వీకరించాలని స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు రూలింగ్ ఇచ్చారు.

సవరణబిల్లు ముసాయిదాలో లేని అంశాలపై ప్రాంతీయకమిటీచేసిన సిఫార్సులను ప్రత్యేకంగా లేవనెట్టి శాసనసభ చర్చించి తీర్పునివ్వాలని స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

నిన్న శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తెలిపిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పై స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు పై విధంగా రూలింగ్ ఇచ్చారు.

సహకారరంగం చట్టం సవరణ బిల్లుపై ప్రాంతీయసంఘం సమర్పించిన నివేదికలో బిల్లు ముసాయిదాలో లేని మౌలికమైన చట్టంలోఉన్న కొన్ని అంశాలపై సిఫార్సులుచేసినదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య చెప్పారు.

వావిలాల గోపాలకృష్ణయ్య వాదాన్ని శ్రీ తెప్పేటి విశ్వనాథం, శ్రీ వి. రాజగోపాలనాయుడు సమర్థించారు.

సహకారశాఖామంత్రి శ్రీ తెంచు రామారావుయుడుసవరణబిల్లులోని అంశాలనుగురించి వివరిస్తూ, సహకారసంఘాల చట్టం అమలులోకివచ్చిన కొన్ని చిక్కులను తొలగించడానికి అవసరమైన అధికారాలను పొందడానికి ఈ సవరణబిల్లు ఉద్దేశించబడినదని ప్రాంతీయ సంఘం కూడా ఇదేఉద్దేశంతో కొన్ని సవరణలను సూచించినదనీ చెప్పారు.

ముసాయిదాబిల్లులోని అంశాలపై చేసిన సిఫార్సులను వదలివేసి ప్రాంతీయ సంఘం నివేదించినరూపంలో బిల్లుపైచర్చ కొనసాగించాలని స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

ఏప్రిల్ నెలలో మంత్రుల ప్రయాణ ఖర్చు వివరాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16

గత ఏప్రిల్ మాసంలో మంత్రుల ప్రయాణ ఖర్చులకింద (1.291-71) రూపాయలు తీసుకున్నారు. అందరికంటే ఎక్కువ ప్రయాణఖర్చుతీసుకున్న దివ్యాంగ సైళ్ళ శాఖలమంత్రి తీసుకున్న తీసుకున్న 1768 రూపాయిలలో హైదరాబాద్‌నుండి ఢిల్లీకి వెళ్లినందానికి 476 రూపాయల విమాన ప్రయాణఖర్చులు కూడా చేరి ఉంది. ఆ తరువాతముఖ్యమంత్రియైన 1498.48 రూపాయలు తీసుకున్నారు. అందరికంటె తక్కువ ప్రయాణఖర్చు తీసుకున్నది సహకారమంత్రి అయిన తీసుకున్న మొత్తం 235.26 రూపాయలు.

ఇతర మంత్రుల ప్రయాణ ఖర్చుల వివరం క్రింది విధంగా ఉంది.

ఆరోగ్యశాఖమంత్రి 470.90పాంథిక సంక్షేమమంత్రి 1286.60 పంచాయతీ రాజ్ మంత్రి1807, పబ్లిక్ వర్క్స్‌మంత్రి 1168.02, అబ్కారీ మద్యనిషేధమంత్రి 781.28, రెవెన్యూమంత్రి 451.60, మునిసిపల్ పరిపాలనామంత్రి 252.78, హోంమంత్రి 890, కార్మిక, రవాణా శాఖలమంత్రి 353.96, ఆర్థిక, పరిశ్రమల శాఖలమంత్రి 1386.60, వ్యవసాయమంత్రి 1457.60.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి పై సమాచారం తెలియచేశారు.

వచ్చేయేడు కొత్త రైల్వే మార్గాల నిర్మాణం జరగదని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (పి. టి. ఐ)

1966-67లో కొత్త రైలుమార్గాల నిర్మాణం జరగదని రైల్వేబోర్డుచైర్మన్ శ్రీ కృపాల్ సింగ్ తెలిపారు.

రైల్వే బడ్జెట్‌లోని ప్రభావమైన అంశాలను పత్రికా విలేకరులకు వివరిస్తూ ఆయన పైవిధంగా తెలిపారు.

ఇంతకుముందు చేపట్టిన రైల్వే మార్గాల నిర్మాణానికి కొత్తబడ్జెట్‌లో కేటాయించిన నిధులను వ్యయపరచటం జరుగుతుందని ఆయన చెప్పారు.

వాటిలోగల ప్రణాళిక తొలి సంవత్సరంలో పనిచేసిన మార్గ నిర్మాణాన్ని రద్దుచేశారో కూడా ఆయన చెప్పలేకపోయారు.

గుంటూరు జీవరక్షా సంఘం ఎన్నికలు

గుంటూరు, ఫిబ్రవరి 16

ఇటీవల ఇక్కడ జరిగిన జీవరక్షా సంఘ సమావేశంలో జంతువులపట్ల ప్రజలలో కారుణ్యభావం పెంపుదలకు దోహదం కలిగించే రచనలు చేయవలసినదిగా ఆంధ్రదేశ మందలి రచయితలను అభ్యర్థిస్తూ తీర్మానము చేశారు. కొత్త సంవత్సరానికి కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు.

శ్రీ రామరాజు వెంకటేశ్వరరావు (అధ్యక్షుడు) శ్రీ కొల్లి బసివిరెడ్డి, శ్రీ బూపాడి యజ్ఞనారాయణ (ఉపాధ్యక్షులు) మోదకి కార్యదర్శి రఘువాధ్‌మల్ జైన్, శ్రీ పీలారామకృష్ణ సహాయ కార్యదర్శులు శ్రీయుతులు గుడిపాడ పుల్లారావు పి. జగన్నాథరావు, ప్రేమ్‌చంద్ మాలాణి, హీరాలాల్ జైన్, హెచ్. సిద్ధలింగం గౌడ్ గొడవర్తి ముక్తేశ్వరరావు సభ్యులు అక్కిరు అలివిమ్మరాజు వెంకటేశ్వరరావు బందరు మోహనరంగారావు, మోహన్‌లాల్ జీ కార్యవర్గ సభ్యులు.

దేవరకొండ బ్లాక్ ప్రాథమికోపాధ్యాయ సంఘం ఎన్నికలు

దేవరకొండ, ఫిబ్రవరి 16

అఖిలభారత ప్రాథమిక ఉపాధ్యాయుల సమాఖ్యకు చెందిన దేవరకొండ బ్లాక్ ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు ఈ నెల 13న జరిగినాయి. దిగువ పేర్కొనినవారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

అధ్యక్షుడు: శ్రీ పి. శరభలింగం, ఉపాధ్యక్షుడు: శ్రీ ఎం. చిన్నయ్య, కార్యదర్శి: శ్రీ మహమ్మద్ అహంగీర్ ఖాన్, సహాయ కార్యదర్శి: శ్రీవయ్యద్ హుసేన్, అర్థసైజింగ్ కార్యదర్శి: శ్రీ ఎం. ఎ. సత్తార్, కోశాధికారి: శ్రీ జి. మల్లయ్య.

గత మూడు మాసాలలో 40 సార్లు సరిహద్దులో చైనా అతిక్రమణలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (పిటిఐ)

1965 నవంబర్ నుండి 1966 జనవరి వరకు భారత, సిక్కిం భూభాగాలలోనికి చైనా 40 సార్లు అక్రమ ప్రవేశం చేసిందని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో తెలియచేశారు.

వివిధ సెక్టార్లలో జరిగిన అక్రమ ప్రవేశాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

నేపా — 11, సిక్కిం—8, లడఖ్ — 20, ఉత్తరప్రదేశ్—1.

ఈ అక్రమ ప్రవేశాల సందర్భంగా పదిమంది భారత జవానులు మరణించారు. ఒకని జాడ తెలియడంలేదు. చైనా జవానులు 89మంది మరణించారని అంచనా.

శ్రీ ఆర్. ఎస్. ఖండేకర్ ప్రశ్నకు సమాధానంచెబుతూ సిక్కిం సరిహద్దులో మరిన్ని అక్రమప్రవేశాలు జరగలేదని రక్షణమంత్రి అన్నారు. చైనా దళాలు వారి ప్రాంతంలో గస్తీతిరుగుతున్నాయి మన భూభాగంలో మా దళాలు నిరంతర జాగరూకతతో కాపలా కాస్తున్నాయి అని ఆయన చెప్పారు.

కామ్రేడ్ ప్రకటన జరగడం చైనాకు ఇష్టంలేదని అందరికీ తెలిసిన విషయమేనని రక్షణమంత్రి శ్రీ మోహన్ ధారియాకు చెప్పారు.

రాయదుర్గంలో ప్రభుత్వ సిబ్బంది నిరసన

రాయదుర్గం, ఫిబ్రవరి 16

రాయదుర్గం యస్. జి. టి. కె. సిబ్బంది "నిరసనదినం" రాణి చిత్రంలో జరుపగా నేడు అధ్యక్షతన జరిపారు. సభకు రాజాబాబు 1000 మంది హాజరైనారు. క్రియాశీలురు యస్. సి. శేషాద్రి వ్యాయవాది సరసంవాలు. పాండ్ మ్యూజరు రామవేంకటరావు, ఉమ్మిశెట్టి రాయుడు తదితరులు తమస్యసించారు. కరువుభత్యం ఇతర రాష్ట్రాలలోలాగే పెంచాలని పిటీ అలౌవెన్సు జిల్లాలలో తగ్గించి తే మార్చి ఒకటి నుండి సమ్మె జరుపాలని తీర్మానించారు. (స్వ. వి.)

బ్యాంకులను జాతీయం చేసే యోచనలేదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

బ్యాంకులను జాతీయంచేసే ప్రతిపాదనేదీ ప్రభుత్వ పరిశీలనలో లేదని ఆర్థికమంత్రి శ్రీ సచీంద్ర చౌధరి నేడు రాజ్యసభలో తెలిపారు.

శ్రీ యు. ఎస్. దేశాయ్ ప్రశ్నకు లిఖిత పూర్వకంగాఇచ్చిన సమాధానంలో ఆయన "నేడు" అని పేర్కొన్నారు.

గుంటూరు తాలూకా గ్రంథాలయ సంఘం ఎన్నికలు

గుంటూరు, ఫిబ్రవరి 16

గుంటూరు తాలూకా గ్రంథాలయ సంఘం సర్వసభ్య సమావేశము ఇటీవల శ్రీ తిరుపురమల్లు లక్ష్మయ్యగుప్త అధ్యక్షతన ఇక్కడ నిర్వహించారు. గ్రంథాలయ శాఖకు ప్రత్యేక డైరెక్టరును నియమించవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాన్ని ఆమోదించారు.

తాలూకాలోని గ్రంథాలయాలను పునరుద్ధరించడానికి కృషి చేయాలని నిర్ణయించారు. కార్యదర్శి వారికి క్రింద పేర్కొన్నవారితో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

శ్రీ అరవపల్లి బ్రహ్మానందం అధ్యక్షులు. శ్రీ బోయపాటి వీరారావు ఉపాధ్యక్షులు. శ్రీ చుండూరి అప్పారావు. కార్యదర్శి. శ్రీగుడివాడ వెంకట గోపాల కృష్ణమూర్తి. కోశాధికారి. శ్రీయుతులు గుంటుపల్లి జ్వాలా నరసింహారావు మూర్బూరిరామణయ్య గోగినేని కనకయ్య పాదర్తి, పాండురంగమోహనరావు. తూనుగుంట్ల జగన్మోహనరావు. నూనె వెంకటేశ్వర రావు. కంచికట్ల వెంకట పున్నారావు. తాడిపర్తి శ్రీ కంఠం. మన్నెచిన్నాగాయ్య. మాడిశెట్టి సుబ్బయ్య సభ్యులు.

జవానుల వినోదార్థం షకీలాబానూ ఖవాలీ కార్యక్రమం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16

ప్రసిద్ధ ఖవాలీ గాయని సినిమాతార షకీలాబానూ భూపాలీ గురువారం మధ్యాహ్నం బొల్లారంలోని ఆ ఎం.ఇ. కేంద్రంలో మన జవానుల వినోదార్థం ఖవాలీ గజల్స్ వినిపిస్తారు.

అఖిల భారత పంచాయతీ సంస్థకు బల్వంత్‌రాయ్ పేరు

అహ్మదాబాద్, ఫిబ్రవరి16 (యు.పి.ఎస్)

గతసంవత్సరం పాకిస్తాన్ దౌర్జన్యానికి గురై కూలిపోయిన విమానంలో మరణించిన గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బల్వంత్‌రాయ్ పేరు మీదుగా అఖిల భారత పంచాయతీ సంస్థ నామకరణం చేయబడుతుందని అధికార వర్గాలద్వారా తెలిసినది.

ఈ సంస్థను దృఢతరంగా నిర్మించడానికి అతోధికంగా విశాలాభివృద్ధి ద్వారా తోడ్పడవలసిందని, జిల్లా, తాలూకా, నగర, గ్రామ పంచాయతీలను. పంచాయతీ శాఖ మంత్రి శ్రీ రజభాయ్‌షా కోరడం జరిగినది.

'కన్యాశుల్కం' ప్రదర్శన

హైదరాబాద్, ఫిబ్రవరి 16

హైదరాబాదులో ఇటీవల జరిగిన భారతీయ నాట్య సంఘం పదుబాలల వార్షిక పదమ్ము సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతీయ నాట్యరూపం విశాఖాలు ఆయా భాషలలో నాటకాలు ప్రదర్శించాయి. ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘంఆధ్వర్యాన నిర్వహించబడుతున్న నాట్య విద్యాలయ రిపర్టరీ బృందం మహాకవి గురజాడ అప్పారావు రచించిన 'కన్యాశుల్కం' ప్రదర్శించారు.

గ్రామీణ విద్యుదీకరణ పథకాలకు 3 కోట్లు కేటాయింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16

వచ్చే ఆర్థికసంవత్సరంలో రాష్ట్రంలో గ్రామీణప్రాంతాల విద్యుదీకరణ పథకాలకు 3 కోట్ల రూపాయలు కేటాయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

విద్యుచ్ఛక్తిని అధికధరతో గ్రామాలకు తెచ్చి విద్యుదీకరణ పథకాలకు ఈ మొత్తం వ్యయం చేస్తారని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

విద్యుచ్ఛక్తియంత్రపరికరాలు తిరిగి ఉపయోగ సామగ్రికొరతవల్ల గ్రామాల విద్యుదీకరణ కార్యక్రమం వేగంగా సాగడంలేదనే విషయం ప్రభుత్వానికి తెలియదనీ, దాదాపు సగం లేదనీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు తెలియజేసినదనీ యంత్రపరికరాలు ఉపయోగ సామగ్రి కొరవడిందనేవిషయం విద్యుచ్ఛక్తిబోర్డు తెలియజేయలేదని అయితే ఈ విషయం విద్యుచ్ఛక్తిబోర్డువారిమండి తెలుసుకోగలనని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

తెలంగాణాలో నాలుగు కొత్త పాలిటెక్నిక్‌లు స్థాపించే ప్రయత్నం

అసెంబ్లీలో విద్యామంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16

రాబోవు ప్రణాళిక కాలంలో తెలంగాణా ప్రాంతంలో నూతనంగా నాలుగు పాలిటెక్నిక్ సంస్థలను వెలకొల్పవలసినట్లు విద్యామంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నేడు అసెంబ్లీలో శ్రీ నరసారెడ్డికి చెప్పారు.

ఈ విషయాన్ని పురస్కరించుకొని చక్కులు అడిగిన ప్రశ్నలకు మంత్రి జవాబు చెప్పుచూ, మెదక్‌లో పాలిటెక్నిక్ సంస్థను వెలకొల్పడానికి స్థానిక ప్రజలు విరాళాలు ఇవ్వడానికి ముందడుగు వేశారని తెలిపారు. సహజంగా ఈ పట్టణానికి ప్రథమ ప్రాధాన్యం లభిస్తుందని మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో జాతీయకలకు ప్రత్యేకంగా పాలిటెక్నిక్ సంస్థలను ఏర్పాటు చేయడం మిక్కిలి అవసరమని పలువురు సభ్యులు మాట్లాడారు. సమయంవచ్చినప్పుడు ఈ ప్రతిపాదనలు కూడా పరిశీలించబడుతాయని మంత్రి చెప్పారు.

ప్రాథమిక పాఠశాలలో మిగతా అన్ని పాఠశాలలలోను లిఖిత పూర్వకమైన పరీక్షలు జరుగుతున్నవని విద్యామంత్రి శ్రీ ఎన్. జగన్నాథం అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

తెలంగాణా ప్రాంత కలప మిల్లుల సంఘ కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 16

తెలంగాణా కలపమిల్లుల కార్మిక సంఘ భవనంలో శ్రీ విశ్వనాథరెడ్డి అధ్యక్షతన తెలంగాణా కలపమిల్లుల కార్మిక సంఘ కార్యవర్గ సమావేశం జరిగినది. తెలంగాణాలోని వివిధ జిల్లాలనుండి వెళ్ళిన ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యదర్శి శ్రీ సి. రామస్వామి ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. అనంతరం అధ్యక్షులు శ్రీ విశ్వనాథరెడ్డి, కోశాధికారి సి. మల్లయ్య, కె. అంజయ్య, కె. నర్సయ్య మొదలగువారలు కలిసి చేసిన తెలంగాణా ప్రచారపర్యటన వివరాలను వివరించారు.

పైసంఘ ఉపాధ్యక్షులు శ్రీ యం. వెంకటేశ్వరరావు కోశాధికారి పై కార్యదర్శి శ్రీ. సి. రామస్వామి కమ్మంలో ఆంధ్రప్రదేశ్ అటవీశాఖా మంత్రులు శ్రీ ఎస్. చెంచురామానాయుడు, అధ్యక్షతన జరిగిన తెలంగాణా కలపమిల్లుల వర్తకుల సమావేశ కార్యక్రమాలు వివరములు తీర్మానాలున్నూ అనంతరం జరిగిన సంప్రదింపుల, అటుతరువాత గంధపు అభివృద్ధిపై ఆంధ్రప్రభుత్వం లైసెన్సు తీసుకొనేగడువును మార్చి 23వరకు పొడిగించిన వివరములున్నూ వివరించి చెప్పుతూ ప్రస్తుతం అనుసరించవలసిన కార్యక్రమాన్ని గురించి సభ్యులను సమాలోచనలు చేయవలసినదిగా కోరారు.

అనంతరం టింబర్ సమాచార సంపాదకులు శ్రీ దిగవల్లి శేషగిరిరావు తెలంగాణా కలపమిల్లుల సంబంధాలలో తీసుకొని రావలసిన సవరణలను గురించి సభ్యులకు వివరించి చెప్పారు.

అనంతరం కార్యదర్శి శ్రీ సి. రామస్వామి తాము ఆంధ్రప్రభుత్వానికి సమర్పించదానికి సయారుచేసిన చిత్తుపెట్టుకొండంను చదివి వినిపించిరి. కొద్ది మార్పులతో దానిని ఆమోదించారు.

పై కార్యవర్గముపక్షాన శ్రీ వి. రామచంద్రయ్య, శ్రీ పి. గోపాలకృష్ణయ్యలను సభ్యులుగా ఎన్నుకొన్నారు. అల్పాహారవిందుతో సమావేశ ముగిసినది.

ప్రయాణప్రమాద భీమాపథకం ప్రవేశపెట్టాలని అసెంబ్లీలో కాంగ్రెస్‌సభ్యుని సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16

రైళ్ళలోను, ప్రభుత్వ బస్సులలోను ప్రయాణంచేసే ప్రయాణీకులకు ప్రమాదం సంభవిస్తున్న అరకొర సమాధానాలనుబట్టి ప్రభుత్వప్రయాణప్రమాద భీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని శాసనసభ్యుడు శ్రీ సి. గున్నయ్య నేడు అసెంబ్లీలో సూచించారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలోనే రాష్ట్ర పభుత్వం భీమాసంస్థలను కూడా సంప్రదించాలని సూచించారు.

ఇటువంటి భీమాపథకాన్ని ప్రవేశపెట్టడంవల్ల ఆకస్మికమరణాలు సంభవించినప్పుడు కుటుంబాలకు ఆర్థికసహాయం అందించడానికి ప్రయాణంచేసే పేదప్రజలకు ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని ఆయన అన్నారు.

మంత్రులు ప్రభుత్వఉన్నతాధికారులు ఉద్యోగరీత్యా సమావేశాలలో ప్రయాణాలు చేయవలసి వచ్చినప్పుడు ప్రభుత్వ ఖర్చుతో లోనాపాయిస్తున్న బీమాలు సమాదాయిమా అటువంటివారికి వర్తిస్తుందని ఆర్థికమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి శాసనసభ్యులు శ్రీ ఎ. సత్యేశ్వరరావు శ్రీ వి. సత్యనారాయణకు చెప్పినప్పుడు శ్రీ గున్నయ్య పైసూచనను చేశారు.

ఈసందర్భంలో నిర్ణయించిన పరిహారం ఒకలక్ష రూపాయలని మంత్రి చెప్పారు. అప్పటికి ఒకటవతరగతిరైలు ప్రయాణం ఈతరం తిలో ప్రయాణంచేయడానికి అర్హులైనట్టి ప్రభుత్వ అధికారుల సందర్భంలో వారు అత్యవసరమైన ప్రభుత్వ కార్యక్రమాలపై పురస్కరించుకొని విమానంలో ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అటువంటివారికి 50 వేల రూపాయలు పరిహారంగా నిర్ణయించబడింది.

పంటలపై రుణాలుఇచ్చే పద్ధతిపై చర్చాగోష్ఠి

కరీంనగర్, ఫిబ్రవరి 16

ఈనెల 18వ తేదీన ఇక్కడ జిల్లా కేంద్రగ్రంథాలయంలో అధ్యక్షతన "పంటలపై రుణాలు ఇచ్చేపద్ధతి" అనే అంశంపై చర్చాగోష్ఠి జరిగినది.

జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ తిరుపతిరావు ఈ గోష్ఠికి అధ్యక్షత వహించారు.

ఇతరుపూర్వం కేంద్ర సహకార బ్యాంకులు భూమిపై కొన్ని రెట్లు మొత్తం మాత్రమే రుణాలు ఇచ్చేవనీ, కాని పంటలపై రుణాలు ఇచ్చే పద్ధతి ప్రవేశపెట్టిన తరువాత ఎంతగా బట్టి అప్పు తిరిగి చెల్లించడానికి రైతులకు శక్తి సరిపడినట్టి ఇప్పుడు రుణాలు ఇస్తూ ఉన్నారు.

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఉపాధ్యక్షుడు శ్రీ విశ్వనాథరెడ్డి, సహకారశాఖ డివిజనల్ రిజిస్ట్రార్ శ్రీ సి. నరసింహారెడ్డి, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జి. చొక్కారావు ప్రభృతులు ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో 114 యూనిట్లు రక్త దానాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16

జవానుల కోసం కేంద్ర రక్తనిధికి 114 యూనిట్ల రక్తం సేకరించడం జరిగినది. కాని అత్యర్థి కానందువల్ల యథధరంగానికి పంపలేదు.

ఆరోగ్యమంత్రి శ్రీ యు తు లు పి. రామగోపాలనాయుడు, రామచంద్రరావు దేశపాండే అడిగిన ప్రశ్నలకు వాటిగా వైవిధ్యం తెలిపారు.

కౌన్సిల్ అఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్

టెండరు నోటీసు

(1) రైట్స్టేషన్ నుంచి లేబరేటరీకి తీసుకుపోవడం (2) లేబరేటరీనుంచి కోతపనిటు హైదరాబాద్, సికిందరాబాద్ ఇంటనగరాలలో వున్న పని యోగ్యతగల కార్మికులు రవాణాచేయడానికి లోడింగు అన్‌లోడింగు జేయడానికి ఒక సంవత్సరానికి (1966-67) నీలువేసిన టెండర్లను పిలుస్తున్నాడి. ఎమ్.ఇ.ఎస్, న్యూసిసిపల్ కార్పొరేషన్ మొదలైన రిజిస్టర్డు/అనుమతి పొందిన రవాణా కంట్రాక్టర్లనుంచి తీసుకోబడును. పూర్తి వివరాలను లేబరేటరీ కార్యాలయంనుంచి పొందవచ్చును.

ప్రతినిధి విడివిడిగా టెండరు ఫారములను ఒక్కొక్కదానికి రు.2/- చొప్పున చెల్లించి లేబరేటరీనుంచి కార్యాలయం పనివేళ రోజులలో 1966 ఫిబ్రవరి 21 లోగా పొందవచ్చును. పూర్తిచేసిన టెండర్లను మధ్యాహ్నం 3-00 గంటలలోగా పంపాలి. అవి అదేరోజున తెరువబడుతాయి.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
రీజినల్ రిసెర్చ్ లేబరేటరీ
హైదరాబాద్-9

సాధ్యపడని వ్యాధులచే రక్తహీనులైన

స్త్రీపురుషులకుశుభవార్త

ఈ దినమే 24 గంటలలో 24 గంటల వ్యవధిలోనే తమ నరాలలో శరీర ఆరోగ్యమును తిరిగి పూర్వోన్నతశరీరము పొందవలసిన్న కీళ్ళ మసక కిక్కిన 24 గంటల్లోనే అనుభవము గలిగి డాక్టర్ లాజాంగారితో కలిసి సత్వరప్రతికర ఆరోగ్యశాలలో పొందండి. వ్యాధి ఏ కారణమువల్ల వచ్చినా గానీ పనుంసకత్వానికి పౌష్టికత్వానికి, స్త్రీ పురుషులనందు వీర్య పుష్టులనందు అవుళ్ళ చికిత్సు మారుళాళ కమ్మకంలో చికిత్స పొందండి పరమల ఎ సీనియర్ స్పెషలిస్ట్ ఆఫ్ కార్డియాలజీ లో నిపుణులు. లాజా (శ్రీ ఎ) తమ పరిశోధన మరియు అనేక కారణాలు జబ్బులు దా. లాజా (శ్రీ ఎ) తో పరిశీలించి గలరు. ఇతర స్త్రీ పురుష వైద్యులచే చికిత్సలు కూడా చికిత్స జరుపబడును అన్ని చికిత్సలు రహస్యముగా చేయబడును

ఫోటోలు ఏ మనిషి ముఖాన్ని బట్టి శరీర మర్మాన్ని తెల్పుతే పూర్తి పూర్తి యున్నచో అదిసమ్మతిముతో జాతకం తయారు అవుతుంది. స్త్రీ పురుషులు ఐదు రోజులలో మాత్రమే జాతకం తయారుచేయబడును

మేనేజర్ రాజా క్లినిక్

వై. యస్. సి. ఏ. బస్ స్టాండు ఎదుట బాలాయనగూడ
హైదరాబాద్ - A. P.

రైలు చార్జీలు పెంచనందుకు లోక్‌సభలో హర్షం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

రైలుచార్జీలను హెచ్చించడం లేదని మంత్రి ప్రకటించినప్పుడు "హియర్ హియర్" అంటూ బల్లలు చరిచి లోక్‌సభ సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

సీజన్ టిక్కెట్ల చార్జీలను కొద్దిగా తగ్గిస్తున్నట్లు ప్రకటించినప్పుడు కూడా సభ్యులు హర్షధ్వానాలు చేశారు. అయితే ఈ తగ్గింపు మద్రాస్ కలకత్తా కొంకాయి సబర్బన్ రైళ్ళకు అది వర్తించదనగానే ఆహర్షం సన్నగా సరిణమించింది.

ఇటీవల సంక్షుభిత సమయంలో ప్రజల రాకపోకలకు ఎట్టి ఆటంకాయం కలగకుండాచే సైనికులకు అవసరమైన వస్తువులను రైళ్లలోఉచితంగారవాణా చేసాయని శ్రీ పాటిల్ అన్నప్పుడు కూడా సభ్యుల హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

నీలంగుబాడవద్ద కృష్ణానదిపై రెండవ రైలు బిడ్డ నిర్మించడం జరిగినదనీ రాబోయే వర్షాకాలానికి పూర్తి కావచ్చిన పనులు బల్లలు చరుస్తూ హర్షధ్వానాలు చేశారు.

వాణిజ్యపర్గ వ్యాఖ్యలు

పెక్కు ముఖ్యమైన వస్తువులపై రవాణా చార్జీలు తగ్గించడం వల్ల లోకాయిలోని పారిశ్రామిక, వాణిజ్య వర్గాలవారు హర్షం ప్రకటించారు. అయితే మిగతా వస్తువుల రవాణా రేటును పెంచడంవల్ల నిరాశ ప్రకటించారు. ఆ హెచ్చింపు జరగకుండా తూనే వీలు ఉన్నదని వారు అన్నారు.

గతమూడు మాసాలలో 40 సార్లు సరిహద్దులో చైనా అతిక్రమణలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (పిటిఐ)

1965 నవంబర్ నుండి 1966 జనవరి వరకు భారత, సిక్కిం భూభాగాలలోనికి చైనా 40 సార్లు అక్రమ ప్రవేశం చేసిందని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో తెలియచేశారు.

వివిధ సెక్టార్లలో జరిగిన అక్రమ ప్రవేశాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

నేపా — 11, సిక్కిం—8, లడఖ్ — 20, ఉత్తరప్రదేశ్—1.

ఈ అక్రమ ప్రవేశాల సందర్భంగా పదిమంది భారత జవానులు మరణించారు. ఒకని జాడ తెలియడంలేదు. చైనా జవానులు 89మంది మరణించారని అంచనా.

శ్రీ ఆర్. ఎస్. ఖండేకర్ ప్రశ్నకు సమాధానంచెబుతూ సిక్కిం సరిహద్దులో మరిన్ని అక్రమప్రవేశాలు జరగలేదని రక్షణమంత్రి అన్నారు. చైనా దళాలు వారి ప్రాంతంలో గస్తీతిరుగుతున్నాయి మన భూభాగంలో మా దళాలు నిరంతర జాగరూకతతో కాపలా కాస్తున్నాయి అని ఆయన చెప్పారు.

కామ్రేడ్ ప్రకటన జరగడం చైనాకు ఇష్టంలేదని అందరికీ తెలిసిన విషయమేనని రక్షణమంత్రి శ్రీ మోహన్ ధారియాకు చెప్పారు.

ప్రత్యేక ప్రతిపాదన!

మిగుల్చుకోండి 25 పైసాలు

(స్టాకు ఉన్నంతవరకు హైదరాబాదు, సికింద్రాబాదులలో మాత్రమే)

మిగుల్చుకోండి 25 పైసాలు

ప్రతి 250 గ్రాముల బ్రూక్ బాండ్ రెడ్ లేబిల్ ప్యాకెట్ మీద



తాజా అయినది స్వచ్ఛమైనది — ఎందుకంటే బ్రూక్ బాండ్ రెడ్ లేబిల్ గాలి దూరని ఎయిర్ టైట్ ప్యాకెట్‌లలో ప్రతివారం మీ షాపులకు తాజాగా అందజేస్తారు.

పొదుపైనది — ఒక ప్యాకెట్టుకు చాలా టీ కప్పులు తయారుచేయవచ్చు. బ్రూక్ బాండ్ రెడ్ లేబిల్‌ను మీరూ వాడండి.

స్టాకు ఉన్నంతవరకు మాత్రమే ఈ ప్రత్యేక ప్రతిపాదన త్వరగా నేడే కొనండి

బ్రూక్ బాండ్ రెడ్ లేబిల్‌తో ఊరగండి

JWT/BB/3023

పోచంపాడు ప్రాజెక్టుకు వచ్చే ఆర్థిక సంవత్సరం 3 కోట్లు కేటాయించాలి

ముఖ్యమంత్రి పద్దకు హయగ్రీవాచారిరాయబారం

హైదరాబాద్, ఫిబ్రవరి 16

పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణాన్ని వాలుగవ ప్రణాళిక కాలంలో శీఘ్రంగా పూర్తి చేయడానికి అగ్ర ప్రాధాన్యతనిస్తూ 1966-67వ సంవత్సరానికి వెంటనే 3 కోట్ల రూపాయలు కేటాయించాలనికోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయమండలి అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి నాయకత్వం క్రింద ముఖ్యమంత్రి ఆర్థికమంత్రి డా కట్టా ఎం. చెన్నారెడ్డివద్దకు నిన్నటి రోజున రాయబారం వెళ్ళిన ప్రతినిధులువిజ్ఞప్తి చేశారు.

ఈరాయబార వర్గంలో శ్రీయుతులు పి. నరసారెడ్డి, జె వెంగళరావు, కె.వి. నారాయణరెడ్డి, కరీంనగర్ జిల్లాలక చెందిన శాసన సభ్యులందరు సభ్యులుగా ఉన్నారు.

పోచంపాడు ప్రాజెక్టుకు 1966-67వ సంవత్సరానికి 1 కోటి 20 లక్షలరూపాయలు మాత్రమే కేటాయించదలచిందని తమకు తెలియవచ్చిందని ఈ మొత్తం చాలా తక్కువవుందని తెలంగాణాప్రాంత మంతటిలోను మిక్కిలి పెద్దదైన ఈ ప్రాజెక్టు నిర్మాణం పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నట్లు ఈ ప్రాంతీయప్రజలు భావిస్తున్నారని రాయబారవర్గ ప్రతినిధులు ముఖ్యమంత్రికి, ఆర్థికమంత్రికి వివరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు తరువాత పోచంపాడు ప్రాజెక్టుమాత్రమే పెద్దదని కేంద్రప్రభుత్వం పరిగణ చేసినట్టు వారు చెప్పారు.

ప్రాజెక్టు నిర్మాణకృషి నిరవధికంగాను నిరంతరాయంగాను కొనసాగడానికి అవసరమైన నిధులను కేటాయించడం మిక్కిలి అవసరమని శ్రీ హయగ్రీవాచారి వక్కాణించారు.

రాయబారవర్గ ప్రతినిధులు చెప్పిన అభిప్రాయాలతో ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి ఉభయులు ఏకీభవించారని కాని ఎక్కువ నిధులను కేటాయించాలని తాము గాఢంగా వాంఛిస్తున్నప్పటికీ ప్రస్తుత ధనాభావంవల్ల వీలు కలుగ లేదని చెప్పినట్టు తెలుస్తోంది. ఐనప్పటికీ ఈ సమస్యను మే నెలలో తప్పక పరిశీలించగలమని చెప్పినట్టు తెలియవస్తుంది.

హుజూరాబాద్‌లో ప్రభుత్వోద్యోగుల నిరసన దినం

హుజూరాబాద్, ఫిబ్రవరి 16

ఈ నెల 9వ తేదీన హుజూరాబాద్ తాలూకాలోని ఉపాధ్యాయులు-ఎస్.జి.టి.లు కాక్లర్క తరగతి ఉద్యోగులు ఇంకా ఇతర ప్రభుత్వోద్యోగులు ఈ నెల 9న తేదీన "నిరసన" దినాన్ని జరిపారు.

ఈనందర్భంలో ఇక్కడ జరిగిన బహిరంగ సభకు ఉపాధ్యాయ సంఘాధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ బహిరంగసభలో తాలూకా యువజన కాంగ్రెసు కార్యదర్శి అమ్మికుంట మునిసిపాలిటీ అధ్యక్షుడు శ్రీ కృష్ణ రాజు మొదలగు ప్రజా నాయకులు ఉపన్యసించారు. ఉద్యోగుల శ్రేయస్సువట్ల ప్రభుత్వం వహిస్తూన్న నిర్లక్ష్యవైఖరిని-అధికధరలను అదుపులో పెట్టలేని చేతకానితనాన్ని వారుతీవ్రంగా విమర్శించారు. అల్పాదాయంగల ఉద్యోగస్తుల కష్టనష్టాలను గూర్చి వివిధ సంఘాల నాయకులు దీర్ఘోపన్యాసాలు చేశారు. రావు మూడుగంటలు జరిగిన సమావేశానంతరం-మధ్యాహ్నమై సూర్యాస్తమయానికే వేతనాలు పెంచుతూ ప్రభుత్వం సత్వర ప్రకటన చెయ్యాలనీ-లేనియెడల మార్చిమొదటివారంలో తమ-తమపదవులనుండి నిష్క్రమించాలని ప్రకటిస్తూ ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

హుస్నాబాద్

హుస్నాబాద్‌లో ఉపాధ్యాయులు వాలుగవ తరగతి ఉద్యోగులు శ్రీ బి. లక్ష్మీ నారాయణ, అధ్యక్షతన సమావేశమై, జీవన వ్యయసూచికనుసరించి బాసికమినిమమ్ రిపోర్టు ప్రకారము మన పొరుగు రాష్ట్రములైన మద్రాసు మైసూరులు తమ ప్రభుత్వోద్యోగులకు వర్తింపచేసిన కరువుభత్యమును వెంటనే ఈ రాష్ట్రంలోని ఉద్యోగులకు వర్తింపజేస్తూ ప్రకటించవలయునని సిటిలోని ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వోద్యోగులకు వర్తించుచున్న ప్రత్యేక సిటీ అలవెన్సును తక్షణమే ఇతర ఉద్యోగులకు వర్తింపజేయవలయునని ఈ రెండు కనీసపు కోర్కెలను ఫిబ్రవరి నెల 25వ తేదీ వరకు తీర్చనిచో మార్చి 1966 నెల మొదటి వారములో "పని బంద్ దినము" జరపగలమని ఒక తీర్మానమును ఆమోదించారు.

"చంద్రమండల ఉపరితలంపై మానవుడు దిగవచ్చు"

మాస్కో, ఫిబ్రవరి 15

"చంద్రమండల ఉపరితలం మానవుడు దిగడానికి వీలుగా వున్నది" అన్నారు. ప్రొఫెసర్ బోరిస్ ఒరోత్స్కీ వెల్యామినోవ్. మాస్కోకుచెందిన యీ ఖగోళ శాస్త్రజ్ఞుడు సోవియట్ రోదసి పరిశోధనా కేంద్రం "లూనా-9" పంపిన చంద్రమండల ఉపరితల ఛాయాచిత్రాలను గురించి టెలివిజన్ లో వ్యాఖ్యానిస్తూ పై విధంగా చెప్పారు.

ఆయన ఇంకా యిలా అన్నారు: మానవుడు దిగడానికి చంద్రమండల ఉపరితలం సుదృఢంగావున్నది ఇదివరకు కొందరు విజ్ఞానశాస్త్రవేత్తలు శోభ్యం చెప్పినట్లు మనం భూపీఠానికి దిగబడిపోము. అక్కడ సమతలమైన ప్రాంతాలు ఉన్నాయి. కనీసం చంద్రమండల "సముద్రాలు" దిగువవైనా వున్నాయి.

మనకు రోదసి పరిశోధన కేంద్రం పంపిన ఛాయా చిత్రాలలోని దిబ్బలు లోయలను గురించి వివరిస్తూ ప్రొఫెసర్ బోరిస్. బహుళరోదసీ పరిశోధక కేంద్రం ఏటవాలు ప్రాంతంలో దిగివుంటుందని అన్నారు.

ఈ ఛాయా చిత్రాలను పరిశీలిస్తే చంద్రమండలపు ఉపరితలం నిర్మాణం ఎలా ఉన్నదో ఖచ్చితంగా నిర్ధారణ అవుతుంది ఇదివరకు భావించబడుతూ వున్నట్లూ భూమి మీద నుండి తీసిన ఛాయాచిత్రాల ప్రాతిపదికగావూహించినట్లూ చంద్రమండలం మీది "తుపాను సముద్రం" అడుగున బసాల్టు లేదని ఇప్పుడు స్పష్టమయింది.

పాలెం ఆర్ట్సుకాలేజీకి బ్రిటిష్ ప్రముఖుని ప్రశంసలు

పాలెం (మహబూబ్‌నగర్ జిల్లా), ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

లండన్‌లోని ఆహార కొరత నిర్మూలన సంస్థ ప్రధాన అధికారి ఫ్రాంక్ హార్ కోర్టుమన్నింగ్ గత పోమవారంనాడు మహబూబ్‌నగర్ జిల్లా పాలెం గ్రామంలోని వెంకటేశ్వర ఆర్టు సైన్సుకాలేజీని సందర్శించారు.

ఆయన కళాశాలలోని వివిధ విభాగాలను తిలకించినమీదటసంస్థ ఉపాధ్యాయులు విద్యార్థుల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ భారతప్రజలుప్రగతి సాధనకై కృషిచేస్తున్నారనడానికి ఈ కళాశాలలో జరుగుతున్న కృషియే నిదర్శనమన్నారు. ప్రభుత్వం నుండి పెద్దగా సహాయం పొందకుండా స్వశక్తిపై ఆధారపడివున్న ఏకైక విద్యాసంస్థ ఇదేనని హార్ కోర్టు అన్నారు.

కళాశాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నదని పాలకవర్గ సభ్యులను ముఖ్యంగా పాలకవర్గ అధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రారెడ్డిని ఆయన అభినందించారు.

ఈ కాలేజి మహబూబ్‌నగర్ జిల్లాలో 1800 అవాకా కలిగి కుగ్రామంగా వున్న పాలెంగ్రామంలో వున్నది గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులకు స్వల్ప ఖర్చులపైఉన్నత విద్యా సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ కళాశాలను నెలకొల్పడం జరిగింది.

టైపురైటింగ్ పరీక్షా ఫలితాలు

HYDERABAD, Feb. 16.

The following is the provisional list of successful candidates of the Government Technical Examinations held during the November/December, 1965 in Typewriting (Written Examination), in the Centres of Andhra area. The results of the candidates from the Telangana Centres have already appeared in these columns:-

BERHAMPUR: 1 2 7 8 10 12 14 and 17.

SRIKAKULAM: 19 20 21 36 37 38 39 43 53 54 57 59 60 61 67 68 72 73 75 76 83 84 85 86 87 and 92.

VIZIANAGARAM: 109 12 15 19 23 52 58 59 60 65 66 68 69 72 74 76 77 92 94 95 97 98.

202 03 04 06 08 09 10 14 17 19 20 27 29 32 33 34 35 36 39 40 41 44 45 and 245-A.

VISAKHAPATNAM: 246 47 49 50 51 52 54 55 56 57 58 60 61 62 64 66 70 71 72 74 91 94 99.

300 06 08 13 14 33 34 36 37 38 39 42 43 44 46 47 48 49 50 51 56 57 63 66 67 68 69 73 78 83 84 86 87 95 96 97.

407 08 12 13 14 16 17 19 20 21 22 23 24 25 27 28 29 30 31 32 61 62 63 64 65 66 67 68 70 71 72 73 74 75 76 77 78 79 80 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99

500 01 02 03 04 05 06 07 08 11 12 15 16 17 18 19 20 21 22 32 38 39 40 41 42 43 44 45 47 50 52 53 54 56 58 61 62 68 70 88 89 90 92 93 94 95 96 97 99.

603 06 07 09 10 12 13 14 22 24 26 27 28 29 31 32 33 35 38 40 41 42 43 46 48 49 52 53 72 77 78 80 84 85 691-A 92 93 94 95 97 98 99.

700 08 09 19 20 21 22 23 26 27 28 29 31 33 34 35 37 41 42 43 45 46 47 48 50 52 53-A 1654 2024 9172 and 9173.

KAKINADA: 755 58 59 64 71 74 76 77 78 79 80 82 83 86 87 91 92 94 95 96 97.

810 11 12 14 16 28 29 30 33 34 51 55 60 62 63 68 69 70 71 73 74 77 78 81 84 85 86 87 88 89 91 94.

901 02 03 06 07 09 16 18 35 39 40 42 43 44 45 50 53 54 57 58 59 61 62 71 72.

1008 17 18 20 27 28 32 36 45 46 65 68 70 75 77 84 92 95 96 97.

1101 02 26 27 30 31 32 35 42 75 76 85 87 88 89 90 92 93 95 96 and 97.

AMALAPURAM: 1210 11 16 19 28 32 34 35 37 38 40 46 48 49 50 53 54 64 65 72 73 84 85 88 89 90 91 93 94 96 98 99.

1302 03 04 06 07 08 09. 9176 77 78 79 and 80.

RAJAHMUNDRY: 1318 23 24 25 26 27 28 30 42 43 44 45 46 47 48 49 51 52 53 54 55 65 66 67 69 70 71 72 81 85 87 88 90 91 96 98 99.

1400 02 06 08 10 11 12 13 14 15 17 18 20 21 25 27 28 30 31 35 43 51 68 70 71 73 74 75 82 83 85 87 89 97.

1504 05 06 09 10 14 19 22 25 31 33 52 53 65 67 71 72 74 75 86 95 96 97 98 99.

1600 03 04 05 09 10 11 19 22 25 26 27 37 42 43 44 45 and 48.

ELURU: 1651 52 56 57 58 60 61 62 66 67 90 99.

1702 06 10 12 13 14 15 39 41 42 43 45 46 49 50 52 55 56 58 59 60 61 66 67 70 79 96 99.

1804 05 06 07 08 09 11 13 17 23 25 26 33 34 35 36 40 44 45 49 51 54 56 57 59 64 65 66 74 98.

1901 04 08 17 and 19.

BHIMAVARAM: 1933 34 35 37 39 40 43 44 47 48 51 53 54 55 56 57 59 60 61 62 64 65 66 67 69 70 71 72 73 74 75 76 77 79 80 81 98.

2002 04 05 08 11 12 13 15 22 26 28 29 32 34 36 37 38 40 41 43 47 55 56 57 58 59 70 71 72 73 76 78 79 81 82 and 87.

PALAKOL: 2102 03 07 09 19 22 25 29 30 37 51 52 53 54 57 63 69 72 77 79 81 87 92 93 94.

2202 03 05 06 07 08 09 10 11 12 14 32 36 41 42 43 44 45 46 47 50 55 65 67 69 70 75 78 79 81 88 92 93 95 98 and 2300.

TADEPALLIGUDEM: 2305 06 07 08 13 14 16 17 19 27 28 29 30 32 47 48 54 57 60 61 63 and 64.

TANUKU: 2380 81 82 85 92 96 97 99.

2401 16 18 19 22 23 27 29 30 33 34 40 41 55 58 65 66 67 78 85 91 97.

2500 01 and 08.

MACHILIPATNAM: 2509 15 17 19 23 24 26 27 28 29 32 34 35 36 38 41 42 54 61 63 64 65 67 70 71 73 76 77 79 80 82.

2615 19 20 26 27 38 39 42 43 44 45 48 51 53 57 61 72 73 74 75 78 79 91 92 94 98 99.

2700 01 02 04 22 23 24 29 30 33 35 36 37 39 40 41 43 44 45 46 48 51 52 53 54 55 75 77 78 81 84 85 86 88 90 91 92 94 95 98 99.

2801 02 06 07 08 11 14 15 17 19 20 23 24 25 26 27 29 31 34 35 36 37 39 43 47 48 49 51 54 55 58 61 63 83 85 87 91 94.

2907 08 16 24 26 28 29 30 31 32 33 34 36 37 38 50 51 52 58 61 62 64 86 87 88 91 92 97 98.

3003 04 05 06 09 13 14 16 and 16-A.

VIJAYAWADA: 3019 24 31 32 36 40 41 44 45 46 47 48 49 50 55 57 58 63 64 65 69 77 78 88 90 94 95 96 99.

3101 02 05 15 20 28 30 31 32 38 39 40 58 69 99.

3200 01 03 05 08 09 12 13 14 16 17 21 22 23 24 25 28 30 31 33 34 36 41 42 45 46 48 49 51 52 53 54 55 56 58 61 64 66 67 77 86.

3326 30 31 35 37 40 41 44 49 50 51 52 55 56 57 59 60 63 65 66 81 85 86 87 88 91 92.

3409 10 11 13 19 20 22 23 24 26 30 31 35 38 39 40 42 43 44 56 57 59 60 61 66 67 82 84 85 87 88 98.

3500 01 02 03 05 06 17 19 21 26 36 37 38 39 41 42 44 45 51 55 56 58 62 69 70 76 84 95 96 98 99.

3600 05 11 12 14 24 29 52 54 55 57 68 75 76 77 81 82 93 96 98 99.

3701 02 03 07 13 16 17 18 21 37 39 48 51 53 56 57 58 62 63 64 66 68 69 70 72 73 74 75 76 83 and 83-C.

GUNTUR: 3785 86 88 89 90 92 95.

3816 19 20 21 22 26 27 28 32 33 35 37 52 53 56 60 62 64 65 66 67 80 86 87.

3907 10 12 14 23 24 26 28 30 32 33 34 38 44 45 46 49 50 51 52 65 67 73 83 85.

4007 08 14 15 17 18 20 21 22 24 26 28 30 33 34 36 52 53 55 56 57 58 59 61 62 65 66 67 70 71 72 73 74 76 77 78 84 85 87 90 91.

4107 12 15 16 17 20 27 39 46 47 48 60 61 62 65 66 67 69 76 77 80 82 83 84 85 87 88 89.

4203 04 10 18 20 21 22 23 24 25 27 28 70 74 75 78 82 83 86 87 89 90 91 93 94 95 96 97.

4309 10 11 12 14 15 16 17 18 19 20 21 22 24 25 26 32 34 37 40 42 45 46 47 49 52 54 55 56 58 63 64 65 66 68 69 73 and 74.

BAPATLA: 4383 84 87 88 89 92 93 95 96 97.

4404 07 08 10 12 13 20 23 33 41 42 43 44 45 46 53 59 60 61 63 65 66 73 74 75 80 81 83 84 86 88 92 93 96.

4503 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 18 31 34 35 37 38 40 41 46 47 50 53 56 57 67 68 71 72 81 86 87 88 89 91 97 and 4602.

TENALI: 4607 14 15 17 18 19 20 21 22 23 34 35 53 54 71 73 74 76 77 78 79 80 81 82 83 84 85 90 92 94 96 98.

4705 12 13 14 15 17 19 21 22 23 24 26 37 38 39 49 52 62 63 64 65 66 67 68 69 72 83 84 90 92 93 94 95 96.

4802 07 08 09 10 19 28 29 31 32 36 37 40 41 49 50 51 52 53 55 57 58 59 60 61 63 64 65 66.

4907 13 19 22 25 26 35 36 38 42 43 49 50 51 52 57 59 61 64 68 69 70 71 72 73 74 78 79 81 84 85 86 88 92 94 95 98.

5000 01 04 08 52 53 54 90 91 92 95 96 97 98 99.

5100 01 02 03 04 05 08 09 17 20 22 26 30 31 32 33 34 52 60 63 65 71 and 72.

NARASARAOPET: 5175 76 81 86 87 90 91 92.

5202 03 09 10 11 12 16 17 20 29 32 34 38 39 41 42 44 45 46 50 51 52 53 54 and 55.

ONGOLE: 5264 77 78 79 81 83 84 86 87 88 89 92 93 96 98.

5303 04 05 08 10 11 12 18 19 29 30 31 32 40 44 45 46 48 49 53 54 69 70 72 73 74 75 76 77 78 79 81 82 83 88 95 and 5401.

NELLORE: 5403 07 20 22 23 32 36 37 42 43 44 46 47 48 50 51 54 62 64 73 74 75 76 77 78 82 84 97 98.

5501 15 16 17 18 20 21 24 25 26 28 31 32 33 34 35 36 37 46 47 48 49 50 65 67 70 72 74 78 79 80 92 93 94 97 98 99.

5600 02 03 05 07 and 5608.

KURNOOL: 5611 17 18 19 21 24 25 26 28 30 32 33 34 35 38 41 51 56 57 59 65 66 67 68 69 79 86 96 97 99.

5700 04 06 09 13 15 16 22 30 41 43 45 48 49 52 53 54 60 61 72 89 92 94 97.

5800 01 12 13 14 15 19 22 28 31 37 39 46 47 49 50 51 53 54 55 57 59 76 and 87.

NOTE: The result of the candidate with Regd. No. 5629 is withheld.

ADONI: 5894 97.

5906 11 13 46 48 49 50 51 52 53 58 59 60 61 63 66 69 72 73 and 75.

ANANTAPUR: 5978 79 80 81 82 83 86 88 89 95 96 97.

6002 09 13 17 18 19 21 22 23 27 38 41 42 45 46 55 59 65 67 69 74 76 78 84 87 91 93 96 97.

6111 12 16 21 22 23 24 33 34 35 36 37 38 39 41 42 44 47 48 49 50 52 63 64 66 and 67.

CUDDAPAH: 6176 83 95 98 99

6204 05 07 08 11 12 15 16 19 20 21 24 28 29 33 34 35 36 38 45 49 52 54 55 56 57 59 61 62 64 65 70 76 77 79 82 85 86 91 92 95.

6301 06 09 10 12 15 16 17 18 and 24.

CHITTOOR: 6336 39 52 53 58 69 71 72 73 74 85 89 91 98.

6408 09 10 20 21 24 and 25.

TIRUPATI: 6436 49 50 51 54 57 61 62 66 67 68 72 78 7980 87 88 89 97 98 99.

6500 02 03 04 05 07 09 12 13 15 16 25 30 31 and 32.

Music And Dance Exam. Results

HYDERABAD, Feb. 16.

The following is the provisional list of successful candidates of the Government Entrance Examination in Music & Dance conducted by the Secretary, State Board of Technical Education & Training, Hyderabad in December, 1965, subject to final confirmation in the Andhra Pradesh Gazette.

Those candidates who are desirous of appearing for the Certificate Examination in Indian Music & Dance to be held in June, 1966 are allowed time upto 1-3-1966 to submit their applications.

Karnatic Music

PASS DIVISION

KAKINADA: 2 3 4 5 8 and 10.
VIJAYAWADA: 11 13 14 17 18 21 22 and 27.
TIRUPATHI: 31 32 34 35 and 36.
HYDERABAD: 40 41 and 43.
VIZIANAGARAM: 44 45 46 47 48 49 52 53 and 56.

Mridangam

VIJAYAWADA: 16 only.

VIZIANAGARAM: 51 only.

Bharata Natyam

VIZIANAGARAM: 50 only.

Drawing Grade-I Lower

HYDERABAD, Feb. 16.

The following is the provisional list of successful candidates of the Government Technical Examinations in Drawing Grade-I (Lower) conducted by the Secretary, State Board of Technical Education & Training, Andhra Pradesh, Hyderabad during December, 1965. The passed candidates who desire to appear for Drawing Grade II (Higher) to be conducted in June, 1966 may send their applications, so as to reach this office on or before 1-3-1966. No further time is allowed thereafter.

FIRST CLASS

SRIKAKULAM: 3 and 14.
VISAKHAPATNAM: 25 only.
RAJAHMUNDRY: 34 36 40 41 and 49.

ELURU: 69 70 76 79 and 81.
VIJAYAWADA: Nil.
GUNTUR: 90 only.
NELLORE: Nil.
KURNOOL: Nil.
CUDDAPAH: Nil.
ANANTAPUR: Nil.
CHITTOOR: Nil.
HYDERABAD: 183 88 92 and 94.
WARANGAL: 203 11 12 and 39.

SECOND CLASS

SRIKAKULAM: 1 2 4 5 6 7 10 11 13 16 and 17.
VISAKHAPATNAM: 24 28 29 30 242 43 44 46 47 and 48.
RAJAHMUNDRY: 31 33 37 39 42 43 44 46 47 48 51 52 53 54 57 59 and 63.
ELURU: 64 67 71 72 73 74 75 and 78.
VIJAYAWADA: 83 84 85 86 87 and 89.
GUNTUR: 91 92 93 94 95 96 and 102.
NELLORE: 105 and 110.
KURNOOL: 116 17 20 23 24 25 27 28 29 30 31 32 and 33.
CUDDAPAH: 137 38 42 43 44 47 and 50.
ANANTAPUR: 151 and 152.
CHITTOOR: Nil.
HYDERABAD: 168 70 73 75 76 77 78 80 81 90 91 93 95 and 98.
WARANGAL: 202 04 05 06 09 10 13 14 19 28 29 30 37 38 and 41-A.

"తాష్కెంటుఒప్పందాన్ని ప్రజలు వ్యతిరేకించాలి"

భారతీయ జనసంఘం విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 16

"మన భూభాగంలో అంగుళం మేరైనా అన్యులకు ఇవ్వడం కల్ల రాజీనామా ఇవ్వడానికైనా అంగీకరిస్తాను గాని హాజీపీర్, కాశ్మీర్, విశాల స్థావరాలను మాత్రం పాకిస్తాన్‌కు అప్పగించడానికి మాత్రం ఎట్టి పరిస్థితులలోను అంగీకరించనని" పార్లమెంటుకు మంత్రి వర్గానికి, ప్రతిపక్షనాయకులకు స్వర్గీయ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి లోగడ ఇచ్చిన హామీకి తాష్కెంటు ఒప్పందం పూర్తిగా విరుద్ధంకాబట్టి ప్రజానీకం దానిని వ్యతిరేకించాలని ఈ నెల 13వ తేదీన ఇక్కడ జరిగిన బహిరంగసభలో డివిజనల్ అధ్యక్షులు శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు విజ్ఞప్తి చేశారు

పట్టణ జనసంఘం అధ్యక్షుడు శ్రీ శిష్టుభరత శాస్త్రి సభకు అధ్యక్షత వహించారు సహాయ కార్యదర్శి శ్రీ ఎన్. ఎల్. కాశీరావు పరిచయ వాక్యాలు చెప్పారు.

వికారాబాదు స్టేషన్‌లో 16 బియ్యంబస్తాల జప్తు

(ఆంధ్రభూమి విలేకరి)

వికారాబాద్, ఫిబ్రవరి 16

వికారాబాద్ స్టేషన్ మాస్టర్ రైల్వే పోలీసు అధికారులు రాయచూర్ ప్యాసింజర్ లోవున్న ఎవరికీచెందని 8 క్వింటాల్స్, 40 కిలోగ్రాములుగల 16 బియ్యం బస్తాలను ఈ నెల 11న ఇక్కడ వశపరచు కొన్నారు

మైసూర్ రాష్ట్రానికి సరిహద్దులకు దొంగరవాణా చేసే ఉద్దేశంతో అధికారులకూ తెలుపకుండా వాటిని రైలులో చేర్చినట్లున్నా. ఈ సరుకుయజమాని రైల్వే అధికారులఎదుటపడనట్టు తెలుస్తున్నది.

సంగారెడ్డిలోమెదక్ జిల్లా ఆటల పోటీలు

సంగారెడ్డి ఫిబ్రవరి 16

ఈ నెల 11వ తేదీన స్థానిక పోలీసు గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ శ్రీ జయరావు మెదక్ జిల్లా టోర్నమెంట్‌కు ప్రారంభోత్సవము జరిపివారు. ఒలంపిక్ జ్యోతిని వెలిగించి కలెక్టర్ స్కూలు విద్యార్థులచే ప్రమాణముతీసుకొన్నారు ఈ టోర్నమెంట్ లో మెదకు జిల్లాలోని అన్ని తాలూకా పాఠశాలలు పాల్గొన్నాయి.

మెదక్ జోగిపేట పాఠశాలల విద్యార్థుల బృందాలమధ్య పుట్ బాల్ పోటీతో టోర్నమెంట్ ప్రారంభమైనది. తత్పశ్చాత్ రాత్రి సాంస్కృతిక ప్రదర్శనములు జరిగినవి.

ఈ కార్యక్రమములు ఈ నెల 16 వ తేదీ వరకు జరుగుతాయి

లెవీ విధానం రద్దుకై ప్రభుత్వానికి మెదక్ రైస్ మిల్లర్ల విజ్ఞప్తి

జోగిపేట, ఫిబ్రవరి 16

ధాన్యం లెవీ వసూలును నిలివివేయాలని మెదక్ జిల్లా రైస్ మిల్లర్ల మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ నెల 10 వ తేదీన ఇక్కడ జరిగిన మెదక్ జిల్లా రైస్‌మిల్లర్ల మహాసభకు వైఖరంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

శాసనసభ స్పీకర్ శ్రీ బి.వి. సుబ్బారెడ్డి ఈ మహాసభకు ప్రారంభోత్సవం చేశారు.

శాసనసభ్యుడు శ్రీ వంగేమాతరం రామచంద్రరావు, శ్రీ జి. లక్ష్మీకాంతం ప్రభృతులు రైస్‌మిల్లర్ల సమస్యలను గురించి వివరించారు

జిల్లాలమధ్య ఆహార ధాన్యాల రవాణాపైగల నిర్బంధాలను తొలగించాలనీ, మైసూరు కేరళ ఆంధ్రప్రదేశ్‌లతోకూడిన ఆహార మండలం ఏర్పాటుచేయాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

రైస్‌మిల్లులలో విద్యుచ్ఛక్తి వాడకంపైగల నిర్బంధాలను సడలించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానం ఆమోదించారు.

జిల్లా రైస్‌మిల్లుల సంఘానికి జరిగిన ఎన్నికలలో ఈదిగువ వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీ బ్రహ్మణయ్య అధ్యక్షులు శ్రీ జి.కృష్ణారావు శ్రీ సంగమేశ్వర రెడ్డి ఉపాధ్యక్షులు శ్రీ కె. నరసింగరావు కార్యదర్శి కమలాపురి విశ్వనాథం సంయుక్త కార్యదర్శి రాజకొండ వెంకయ్య కోశాధికారి.

నేతసహకారనూలుమిల్లు కార్మిక సంఘ ఎన్నికలు

సికిందరాబాద్, ఫిబ్రవరి 16

నేత సహకార నూలుమిల్లు కార్మిక సంఘ నూతన కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు ఉపాధ్యక్షులు శ్రీజి. వెంకటస్వామి (మాజీ శాసనసభ్యుడు) ఎస్. రామస్వామి, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీ జి. ఆర్. ఆనమయ్య శ్రీ తోట జగన్నాథ్, అర్థసైనికర్ శ్రీ కె. రాములు, కోశాధికారి శ్రీ పి. యాదగిరి సభ్యులు శ్రీయుతులు కె. వెంకటరావు, నరసింహారెడ్డి, ఆర్. ప్రసాదరావు, సూర్యనారాయణ, డి వెంకయ్య, యం కనకారావు ఎ ఈశ్వర్ రావు.

ఈ సందర్భంలో ఈ నెల 10న జరిగిన సంఘ సర్వసభ్య సమావేశానికి శ్రీ టి. అంజయ్య (శాసనసభ్యుడు) అధ్యక్షత వహించారు.

దుకాణాల సిబ్బంది ఉద్యోగ స్థితిగతులను క్రమబద్ధం చేసే బిల్లుపై అసెంబ్లీ చర్చ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 16

దుకాణాలు, సినిమాలు హోటళ్ళు తదితర వ్యాపార సంస్థలలో పని చేసే వారి ఉద్యోగ స్థితిగతులను క్రమబద్ధం చేసే చట్టం సమన్వయ సవరణలు ఉద్దేశించిన బిల్లుపై నేడు అసెంబ్లీలో అనంపూర్తిగా చర్చ జరిగినది.

జాయింట్ సెలెక్టు కమిటీ పరిశీలించి సభకు తిరిగి సమర్పించిన ఈ బిల్లును కార్మిక శాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు చర్చకు ప్రవేశపెట్టి బిల్లులోనిముఖ్యాంశాలను వివరించారు.

దుకాణాలు ఇతర వ్యాపార సంస్థలలో పనిచేసే వారి ప్రయోజనాలను రక్షించడానికై ఈ బిల్లు ఉద్దేశించబడినదని పార్ట్‌టైమ్ ఉద్యోగులకు కూడా రక్షణ కల్పించబడుతూ ఉన్నదని కార్మికశాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి చెప్పారు.

ఈ బిల్లు ద్వారా గ్రాట్యుటీ తదితర సౌకర్యాలు పార్ట్‌టైమ్ ఉద్యోగులకు కూడా వర్తింపజేయబడుతున్నాయనీ ఈ సౌకర్యాలు పార్ట్ టైమ్ ఉద్యోగులకు వర్తింపజేయడం ఇదే ప్రథమమనీ శ్రీ బి. వి. గురుమూర్తి చెప్పారు.

సహకార సంఘాలయాజమాన్యంలో ఉన్న సంస్థలు ఫ్యాక్టరీ చట్టం పరిధిలో లేని కొన్ని సంస్థలనుకూడా ఈ బిల్లులో చేర్చడం జరిగినదని ఆయన వివరించారు.

దుకాణాలు, వ్యాపార సంస్థలలో పనిచేసే సిబ్బంది పోషణలో ఉన్నవారి ప్రయోజనాలనూ మహిళాఉద్యోగుల ప్రయోజనాలకు కూడా ఈబిల్లులో రక్షణ కల్పించబడినదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ చర్చను ప్రారంభిస్తూ ఈబిల్లుపట్ల హర్షం ప్రకటించారు.

ఈబిల్లును మెరుగుపరచి సమగ్రంగా తయారుచేయడానికి ఇంకా అవకాశం ఉన్నదనీ, కనీసవేతనాలకు సంబంధించిన అంశాన్నికూడా ఈబిల్లులో చేర్చాలని వందరూపాయలు కనీసవేతనంగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించాలని శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ కోరారు.

దుకాణాలు వ్యాపారసంస్థల సిబ్బందికి బోనస్, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాలు కూడా వర్తింపజేయాలని శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ కోరారు.

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ప్రసంగిస్తూ ఉండగా సభ వాయిదా పడినది.

పెద్దదవుతున్న పగలు

మాస్కో, ఫిబ్రవరి 16 టాస్

భూమండల పరిభ్రమణకాలం అంతకంతకూ తగ్గుతున్నది. ఇందుకు కారణం ఏమిటో విజ్ఞానశాస్త్రవేత్తలు ఇంతవరకూ ఏమీ చెప్పలేక పోతున్నారు

మాస్కోలో జరిగిన సోవియట్ దేశ విజ్ఞాన పరిషత్తు సమావేశంలో గ్రహాలగురించిన సమాచారంలో ప్రవీణుడైన ఎకడమీషియన్ వ్లాడిమిర్ కాటెల్నికోవ్ మాట్లాడుతూ పై విషయం వెల్లడించారు, ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా జరిపిన కొలతల ప్రకారంగతసంవత్సరం మొదటి తొమ్మిది మాసాల్లో పగటి కాలం 0.6 మిల్లి సెకెనులు హెచ్చినట్లు తెలుస్తున్నది. 1968 మార్చినుండి 1965 అక్టోబరు వరకు 1.6 మిల్లి సెకెనులు పెరిగింది.

ఒకమిల్లి సెకెను అంటే ఒకసెకెనులో వెయ్యవభాగం. దీనినిబట్టి చూస్తే పెద్ద మార్పేమీ లేదని అనిపించవచ్చు. అయినప్పటికీ ఇందుకు కారణమేమిటో చెప్పలేక పోతున్నామని ఎకడమీషియన్ కాటెల్నికోవ్ అంటున్నారు

అనేక సంవత్సరాల కాలంలో జరిపిన పరిశీలనలవల్ల తేలిన విషయం యేమిటంటే 120 సంవత్సరాలకాలంలో పగలు ఒక మిల్లి సెకెను పెరగాలి. "అందువల్ల యిప్పుడు కనుగొనబడిన అంశం అనిరీతమైనదిగా వున్నది. ఈ అంశానికి కారణం యేమిటో తెలుస

వాణిజ్యభూమి

ధరలపై రవాణారేట్ల హెచ్చింపు ప్రభావం తప్పదని వాణిజ్య ప్రముఖుని వ్యాఖ్య

మద్రాసు ఫిబ్రవరి 16

పరకుల రవాణాపై రైల్వే మంత్రి విధించిన మూడు శాతం సర్చార్జి కారణంగా కొంత ధరల పెరుగుదల తప్పదని ఆంధ్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ వి. బ్రహ్మయ్య నేడు ఇక్కడ వ్యాఖ్యానించారు.

రవాణా చార్జీల హెచ్చింపు చిన్న తరహా వ్యాపారస్తుల, చిన్న తరహా పారిశ్రామికుల ప్రయోజనాలకు హానికరమని ఆయన విమర్శించారు.

మద్రాసు, కలకత్తా, బొంబాయిలలో కూడా సీమను టిక్కట్ల రేట్లను రైల్వే మంత్రి తగ్గించి ఉంటే బాగుండేదని ఒక ప్రకటనలో శ్రీ బ్రహ్మయ్య మాచించారు.

రవాణా చార్జీలను పెంచకుండా ఖర్చును తగ్గించే మార్గాలపై రైల్వే మంత్రి దృష్టి కేంద్రీకరించి ఉంటే బాగుండేదని కూడా ఆయన పేర్కొన్నారు.

మద్రాసులోకాఫీకంపెనీ వాటాల వ్యాపారం

మద్రాసు, ఫిబ్రవరి 16

నేడు మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో ప్లాంటింగ్స్ జాబితాలోని కంపెనీల వాటాలలో వ్యాపారం బాగా జరిగింది ధోరణిమాత్రం క్రమబద్ధంలేకుండాసాగింది

సుగర్స్‌లో దక్కన్ సుగర్స్ వాటాల ధర 6 పైసలు తగ్గింది.

ప్లాంటింగ్స్‌లో బాక్టర్ లానీవ్యాలీ వాటాల ధర 7 పైసలు పెరిగింది కన్సాలిడేటెడ్ కాఫీ వాటాల ధర 8 పైసలు పెరిగినా బేరాలు జరగలేదు పెరియకరమలై వాటాలు గ్రేండటి ముగింపు ధర స్థాయిలో చేతులు మారాయి. కొచ్చిన మలబార్ వాటాల ధర మాత్రం 20 పైసలు తగ్గింది.

టెక్స్‌టైయిల్స్ వాటాలలో వ్యాపారం మందకొడిగాసాగి సౌత్ ఇండియా విస్కోజ్ వాటాలధర 50 పైసలు పెరిగింది.

ముగింపుధరలు (ఫిబ్రవరి 16)

వాయిదాబాబితా:- దక్కన్ సుగర్స్ 8-60, బ్లూమౌంటెన్స్ 2-00. కొచిన్ మలబార్స్ 6-75. కన్యాలిడేటెడ్ కాఫీ 26-88, బాక్టర్ లానీ వ్యాలీ 3-12 పెరియకరమలై 3-85 లక్ష్మి 114-50 మదురై 29-00, సౌత్ ఇండియా విస్కోజ్ 17-50. తిరుమ్కూరు రేయాన్స్ 16-00. అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 18-50 అశోక్ లీల్యాండ్స్ 5-63. దాల్మియాసిమెంట్ 11-90, ఇండియా సిమెంట్స్ 4-90 మెట్టూర్ కెమికల్స్ 11-25.

నగదుజాబితా:-

సెక్యూరిటీలు: భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985) 98-00 (1986) 99-90. మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970) 92-80. (1972) 88-00. 4 1/2 శాతం (1974) 87-50.

బ్యాంకులు:- యునైటెడ్ కమర్షియల్ 68-00

కాటన్:- బాసంతి 8-09. జయశ్రీ 11-00

లోగ్గు:- మ్యాథిర్ థామ్ 11-62 వెస్టర్న్ బెంగాల్ 7-56

జనపనార:- గ్యాంజెస్ 7-94 కిన్నిసన్ 72-00, మాడియా 7-81 మ్యాన్చెస్టర్ 6-19

సిమెంట్స్:-సోన్ వ్యాలీ 3-03.

కెమికల్స్:- కెమికల్స్ అండ్ పైలర్ 14-69. ఇండియన్ ఎక్స్‌ప్లోజిల్స్ 20-62

ఇంజనీరింగ్ కంపెనీలు:-బ్రిటానియా 8-00, హిందుస్తాన్ వైర్ లిమిటెడ్ 8-31. జె.కే. స్టీల్ 16-75 జెస్వాప్ 20-81 కుమర్ ధూబి 4-75. మాస్టర్స్ 2-75.

మిశ్రమజాబితా: - అపోసిడేటెడ్ బ్యాట 17-94, అపోసిడేటెడ్ హోటల్స్ 8-44 బాల్మర్ లారీ 164-00 హిల్స్‌టి 2-90 హోరెమిల్లర్ 3-95 మార్టిన్ బర్న్ 18-12 యూనియన్ కార్బైడ్ 28-00.

పేపర్ మిల్స్:-సిర్పూర్ 10-31.

సిమెంట్:- ఇండియా స్టీమ్‌షిప్ 5-44.

సుగర్స్:-కామ్పూర్ 7-69 రజాబులంద్ 7-03.

టీ:- ఎథెల్ బారీ 14-25 హటిపిరా 5-44. హాగ్రజాబిలి 22-00 హుల్దిబారీ 8-19. పత్రికోలా 172-75,

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి. ఫిబ్రవరి 16

నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారంలో షేర్ల ధరలు హెచ్చు తగ్గులు చూపి చివరకు మిశ్రమధోరణిలో ముగిసాయి. నిన్నటిరోజున కేంద్ర ఆర్థిక మంత్రిని ఎనిమిది స్టాక్ ఎక్స్ఛేంజీల ప్రెసిడెంట్లు కలుసుకున్నప్పుడు కొన్నిరకాల పన్నులను సవరించడంలోమా లేదా తీసివేయడంలోమా ఉన్న ఇబ్బందులను మంత్రి వివరించినఫలితంగాస్టాక్ మార్కెట్ ఈ ధోరణి ప్రదర్శించింది. ఒక ప్రముఖ అవగాహనకు వచ్చిన మిల్స్. కాకా ఆర్డినరీ వాటాలను విడుదల చేయ ప్రయత్నించడంతో ధరలు తగ్గు ముఖం పట్టాయి. వాణిజ్య బ్యాంకులను జాతీయంచేసే పథకం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదన్న వార్తలను రాజ్యసభలో కేంద్ర ఆర్థిక మంత్రి ఖండించడంతో ముగింపు వేళకు షేర్లధరలు కొంచెం పెరుగుదల చూపాయి. ముఖ్యంగా సెంచరిమిల్స్ ఇండియన్ బర్న్స్. కాకా ఆర్డినరీ వాటాల ధరలలో ఈ పెరుగుదల కనబడింది

ముగింపు ధరలు (ఫిబ్రవరి 16)

స్టీల్స్:- కాకా ఆర్డినరీ 187-50 ఇండియన్ బర్న్స్ 24-32.

టెక్స్‌టైయిల్స్:- బొంబాయి డైయింగ్స్ 52-70, పెంట్రల్ ఇండియా 44-50 పెంచర్ 503-50 ఇండియా యునైటెడ్ ఆర్డినరీ 6-80 ఇండియా యునైటెడ్ వాయిదా 0-82. కోహినూర్ 267-50, స్టాండర్డ్ 268-00 స్వదేశీ 191-50.

మిశ్రమజాబితా:- అపోసిడేటెడ్ సిమెంట్ కంపెనీ 141-50; బేలాపూర్ సుగర్ 166-00. బొంబాయి బర్మా ట్రేడింగ్ 40-75; బొంబాయి పెట్రోల్ 1-62. ఇండియన్ కాపర్ 2-56, సెమన్ టేయాన్స్ 376-00 హిందుస్తాన్ మోటార్స్ 15-20, ప్రిమియర్ ఆటో 72-00, ప్రిమియర్ కన్‌స్ట్రక్షన్ 220-00; సిండియా 11-64; కాకా కెమికల్ 17-96; కాకా లోకోమోటివ్ 218-26 వోల్టాస్ 208-75; ముకుంద్ ఐరన్ 12-80, ఫిలిప్స్ 186-25. కాకా మిల్స్ 40-25. ఆస్కా సిమెంట్ 10-16. శివరాజ్ పూర్ 16-00 కాకా అయిల్స్ 47-00 హాలిచరణ్ సుగర్ 146-00 సిమ్కో 184-50.

ప్రత్తి మార్కెట్

బొంబాయి. ఫిబ్రవరి 16

అసోసియేషన్ ఎమ్.సి. వీరి వారీ (మార్చి వాయిదాధర) 877-00 కనిష్ఠ ధర 878-25 గరిష్ఠ ధర 879-00 ముగింపుధర 877-75 మే ముగింపు 888-75

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా ఫిబ్రవరి 16

(ముగింపు ధరలు)

క్లియర్డ్ సెక్యూరిటీలు:-

బిర్లా జనవరి 28-25; డబ్లిప్ రబ్బర్ 20-31 కేశోరామ్ ఇండస్ట్రీస్ 20-25 గెస్టకీన్ విలియమ్స్ 17-25; హిందుస్తాన్ మోటార్స్ 15-25 ఇండియన్ అల్యూమినియమ్ 25-56; ఇండియన్ కాపర్ 2-55. ఇండియన్ బర్న్ 28-62 (ఎక్స్ డివిడెండ్) ఓరియంటల్ పేపర్ 29-75 ఓరిస్సా సిమెంట్ 10-31; రోహ్‌టాస్ ఇండస్ట్రీస్ 7-69 టెక్స్‌టైయిల్ మెషినరీ 19-16.

నాన్ క్లియర్ సెక్యూరిటీలు;—

3 శాతం రుణం (1986) 64-80; 3 శాతం రుణం (1966-68 98-00 4 శాతం రుణం (1969) 98-80 4 శాతం (1972) 98-40 3 శాతం (1970-75) 84-75.

బ్యాంకులు:- యునైటెడ్ కమర్షియల్ 68-00

కాటన్:- బాసంతి 8-09. జయశ్రీ 11-00

లోగ్గు;- మ్యాథిర్ థామ్ 11-62 వెస్టర్న్ బెంగాల్ 7-56

జనపనార;- గ్యాంజెస్ 7-94 కిన్నిసన్ 72-00, మాడియా 7-81 మ్యాన్చెస్టర్ 6-19

సిమెంట్స్;-సోన్ వ్యాలీ 3-03.

కెమికల్స్;- కెమికల్స్ అండ్ పైలర్ 14-69. ఇండియన్ ఎక్స్‌ప్లోజిల్స్ 20-62

ఇంజనీరింగ్ కంపెనీలు:-బ్రిటానియా 8-00, హిందుస్తాన్ వైర్ లిమిటెడ్ 8-31. జె.కే. స్టీల్ 16-75 జెస్వాప్ 20-81 కుమర్ ధూబి 4-75. మాస్టర్స్ 2-75.

మిశ్రమజాబితా: - అపోసిడేటెడ్ బ్యాట 17-94, అపోసిడేటెడ్ హోటల్స్ 8-44 బాల్మర్ లారీ 164-00 హిల్స్‌టి 2-90 హోరెమిల్లర్ 3-95 మార్టిన్ బర్న్ 18-12 యూనియన్ కార్బైడ్ 28-00.

పేపర్ మిల్స్:-సిర్పూర్ 10-31.

సిమెంట్:- ఇండియా స్టీమ్‌షిప్ 5-44.

సుగర్స్:-కామ్పూర్ 7-69 రజాబులంద్ 7-03.

టీ:- ఎథెల్ బారీ 14-25 హటిపిరా 5-44. హాగ్రజాబిలి 22-00 హుల్దిబారీ 8-19. పత్రికోలా 172-75,

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి. ఫిబ్రవరి 16

నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారంలో షేర్ల ధరలు హెచ్చు తగ్గులు చూపి చివరకు మిశ్రమధోరణిలో ముగిసాయి. నిన్నటిరోజున కేంద్ర ఆర్థిక మంత్రిని ఎనిమిది స్టాక్ ఎక్స్ఛేంజీల ప్రెసిడెంట్లు కలుసుకున్నప్పుడు కొన్నిరకాల పన్నులను సవరించడంలోమా లేదా తీసివేయడంలోమా ఉన్న ఇబ్బందులను మంత్రి వివరించినఫలితంగాస్టాక్ మార్కెట్ ఈ ధోరణి ప్రదర్శించింది. ఒక ప్రముఖ అవగాహనకు వచ్చిన మిల్స్. కాకా ఆర్డినరీ వాటాలను విడుదల చేయ ప్రయత్నించడంతో ధరలు తగ్గు ముఖం పట్టాయి. వాణిజ్య బ్యాంకులను జాతీయంచేసే పథకం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదన్న వార్తలను రాజ్యసభలో కేంద్ర ఆర్థిక మంత్రి ఖండించడంతో ముగింపు వేళకు షేర్లధరలు కొంచెం పెరుగుదల చూపాయి. ముఖ్యంగా సెంచరిమిల్స్ ఇండియన్ బర్న్స్. కాకా ఆర్డినరీ వాటాల ధరలలో ఈ పెరుగుదల కనబడింది

ముగింపు ధరలు (ఫిబ్రవరి 16)

స్టీల్స్:- కాకా ఆర్డినరీ 187-50 ఇండియన్ బర్న్స్ 24-32.

టెక్స్‌టైయిల్స్:- బొంబాయి డైయింగ్స్ 52-70, పెంట్రల్ ఇండియా 44-50 పెంచర్ 503-50 ఇండియా యునైటెడ్ ఆర్డినరీ 6-80 ఇండియా యునైటెడ్ వాయిదా 0-82. కోహినూర్ 267-50, స్టాండర్డ్ 268-00 స్వదేశీ 191-50.

మిశ్రమజాబితా:- అపోసిడేటెడ్ సిమెంట్ కంపెనీ 141-50; బేలాపూర్ సుగర్ 166-00. బొంబాయి బర్మా ట్రేడింగ్ 40-75; బొంబాయి పెట్రోల్ 1-62. ఇండియన్ కాపర్ 2-56, సెమన్ టేయాన్స్ 376-00 హిందుస్తాన్ మోటార్స్ 15-20, ప్రిమియర్ ఆటో 72-00, ప్రిమియర్ కన్‌స్ట్రక్షన్ 220-00; సిండియా 11-64; కాకా కెమికల్ 17-96; కాకా లోకోమోటివ్ 218-26 వోల్టాస్ 208-75; ముకుంద్ ఐరన్ 12-80, ఫిలిప్స్ 186-25. కాకా మిల్స్ 40-25. ఆస్కా సిమెంట్ 10-16. శివరాజ్ పూర్ 16-00 కాకా అయిల్స్ 47-00 హాలిచరణ్ సుగర్ 146-00 సిమ్కో 184-50.

యూనిట్ రేటు

బొంబాయి ఫిబ్రవరి 16

రేపటిరోజున (17వ తేదీ) యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు అమ్మకపు ధర 10-15.

తిరిగి కొనుగోలు ధర 10-00.

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజ్

హైదరాబాదు. ఫిబ్రవరి 16

ఈ వారంలోపరుగా నేటితోమూడవ రోజు కూడా హైదరాబాదుస్టాక్

ఆటోమాటిక్ యంత్రాలు ప్రవేశపెట్టే యోచన విరమణకై విజ్ఞప్తి

విజయవాడ సభ తీర్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ ఫిబ్రవరి 16

ఆటోమాటిక్ యంత్రాలపట్ల వ్యతిరేకతను వ్యక్తం చేయడానికై ఈ నెల 10 న స్థానిక రామమోహన్ లైబ్రరీ హాలులో జరిగిన సమావేశం ఆటోమాటిక్ యంత్రాలను ప్రవేశపెట్టే పక్షంలో నిరుద్యోగుల సంఖ్య పెరగగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ ఈ ప్రతిపాదన అమలుకాకుండా నిలుపుదల అయ్యేటట్టు చూడవలసిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తిచేసింది. సమావేశానికి శ్రీ తోట్యాళ్లట్ల సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

ఎలక్ట్రిక్ కంప్యూటర్లను ప్రవేశపెట్టడంవల్ల ఇదివరకే ఉద్యోగాల పరిస్థితి మరీ విషమించగలదన్న అభిప్రాయాన్ని సమావేశం వెల్లడించింది. అఖిల భారత తపాలాశాఖ ఉద్యోగుల సంఘ (మూడవ తరగతి) అధ్యక్షుడు శ్రీ కె. జి. బోస్. ప్రసంగిస్తూ పైగ్రేటు పబ్లిక్ రంగాలకు చెందిన పరిశ్రమలలో ఈ యంత్రాలను ప్రవేశపెట్టే విషయాన్ని కామంజా వ్యతిరేకించగలమన్నారు అన్ని స్పేర్ యూనియన్లు ఆటోమాటిక్ యంత్రాలు పెట్టాలన్న ప్రతిపాదనపట్ల అత్యంతరం తెలుపగలవన్నారాయన.

ఆటోమాటిక్ యంత్రాలను ప్రవేశపెట్టరాదన్న అంశాన్ని బలపర్చవలసిందని సమావేశం పార్లమెంటు సభ్యులను కోరుతూ ఒక తీర్మానంచేసింది. సమావేశంలో ఎల్. ఐ. సి. సిబ్బంది సంఘ ప్రాంతీయశాఖ కార్యదర్శి శ్రీ కె. పి. మీనన్, శ్రీ ఎ. వి. కె. చైతన్య శ్రీ జి. వి. సుబ్బరాయ శాస్త్రి, శ్రీ ఎస్. వి. శాస్త్రి శ్రీ యుతులు టి. వెంకటేశ్వరరావు. ఎస్. వి. రావు ఎస్. వి. సుబ్బరాజు ప్రభృతులు ప్రసంగించారు.

ఆటోమాటిక్ యంత్రాలను ప్రవేశపెట్టే ప్రతిపాదనలను అమలు పరచడం జరిగితే సెక్కుమంది ఉద్యోగులకు ముప్పు వాటిల్లుతుందని వేలాది ప్రజలు దారులకు లోనవుతారని. సుమారు 40 వేల మంది ఉద్యోగాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడగలదని శ్రీ మీనన్ విలేకరులతో అన్నారు. ఒక్కొక్క ఆటోమాటిక్ యంత్రానికి సుమారు 55 లక్షల రూపాయల మొత్తాన్ని వెచ్చించవలసివుంటుందని చెప్పారు.

ఎవరెస్టు విజయానికి మహిళల బృందం

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 16 (యు.పి.ఎస్) వచ్చే రెండు మూడు సంవత్సరాల్లో ఎవరెస్ట్ శిఖరాన్నారోహించటానికి కేవలం స్త్రీలుమాత్రమే గల ఎత్తిట్టును పంపే ప్రయత్నం జరుగుతున్నది.

ఈ విషయంలో దేశంలోని వివిధ పర్వతారోహణ సంస్థలకు, ఉత్సాహవంతులైన మహిళా సభ్యుల పేర్లను సూచించవలసిందిగా డార్జిలింగ్ లోని హిమాలయ పర్వతారోహణ కేంద్రం వారు ఆదేశాలు పంపారు. వారికి ఎవరెస్ట్ శిఖరారోహణకుగాను ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వబడుతుంది

ఇంతవరకూ భారత మహిళా పర్వతారోహకులు 17000 నుండి 21000 అడుగుల ఎత్తునగల హిమాలయ పర్వత శిఖరాలను ఆరోహించటం జరిగింది.

చింతపండు	80-00	160-00
ఉల్లిగడ్డ	17-00	22-00
గోధుమలు	126-00	180-00
ఎర్రగోధుమలు	110-00	120-00
మక్క గోధుమలు	118-00	120-00
కుసుమలు	88-00	90-00
నువ్వులు	145-00	180-00
యిలాతిపలకుచి	186-00	187-00
పెసలు	194-00	188-00
ఆముదాలు	106-00	110-00
ప్రత్తిగింజలు	65-00	66-00
పెద్దకందిపప్పు	106-00	107-00
చిన్నకందిపప్పు	98-00	95-00
మినప పప్పు	100-00	103-00
పెసరపప్పు	117-00	119-00
పిరిపెసరపప్పు	74-00	80-00
ధనియాలు	220-00	240-00
మూకె(10కిలో)లు	83-00	88-75

బొంబాయి మార్కెట్

బుధవారం 16-2-1966

పెండి కెడి	365-00
లవంగాలు	405-00
పుదీన	90-00
పాదరసం	8000
కర్పూరం	26-50
మిరియాలు	201-00
కొబ్బరి మూకె	49-50

మూకెగింజలు కెడి

వేరుపెసర పెద్దవి	78-25
నిజాం	79-50
కోరమాండల్ కెడి	82-75
అవిసె చిన్నవి	64-25
అవిసె పెద్దవి కెడి	65-50
అవిసెమూకె కెడి	28-25
ఆముదాలు (మద్రాసు)	61-00
ఆముదాలు పెద్దవి	60-00
వేరుపెసర మూకె	34-70
ఆముదం (మొదట)	24-50
ఆముదం (రెండవ)	22-75

రామకృష్ణ మఠం అధ్యక్షుడుగా స్వామి వీరేశ్వరానంద

కలకత్తా ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

ఇక్కడికి 7 మైళ్ళ దూరానవున్న బేలూర్ లో ఈ ఉదయం జరిగిన రామకృష్ణమఠం మిషన్ల ట్రస్టీలబోర్డు సమావేశంలో యీ రెండుసంస్థల అధ్యక్షుడుగా స్వామి వీరేశ్వరానందజీ మహారాజ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

1961 నుండి రామకృష్ణమఠం మిషన్లకు ప్రధాన కార్యదర్శిగావున్న స్వామి వీరేశ్వరానందజీ మహారాజ్ గత అక్టోబర్ 6న సిద్ధి పొందిన స్వామి మాధవానందజీ మహారాజ్ స్థానానికి రామకృష్ణమిషన్ సంస్థల అధ్యక్షపదవికి ఎన్నికైనారు. ఈ క్రింది వారు సంస్థల అధ్యక్ష ఉపాధ్యక్ష కార్యదర్శి పదవులకు ఎన్నికైనారు. వారి పేర్లు యివి:- స్వామి నిర్వాణానందజీ మహారాజ్. స్వామి ఓంకారానందజీమహారాజ్. (ఉపాధ్యక్షులు) స్వామి గంభీరానందజీ మహారాజ్(ప్రధానకార్యదర్శి).

రాయదుర్గంలో మహాశివరాత్రికి యక్షగాన ప్రదర్శనం

రాయదుర్గం ఫిబ్రవరి 16

బహుశా ఆంధ్రలో ప్రప్రథమంగా కేరళ కళానగరగోడు యక్షగాన దేవి మహాత్మ్యం అనుపాటకమును పవిత్ర శివరాత్రివాడు రాయదుర్గం ప్రసన్న వేంకటరమణ స్వామి దేవాలయంలో ఆస్థాన మంటపం నిర్మాణమునకు గాను ప్రదర్శిస్తున్నారు ఈ నాటక మండలి సభ్యులు భారత రిపబ్లిక్ అవార్డుపొందిన డాక్టర్ రాధాకృష్ణన్‌గారి మన్ననలు పొందినవారు ఈ సందర్భంలో శ్రీ పేరటూరు నారాయణ రావు పి రాట్లు చేశారు.

శాస్త్రికి వైద్యసౌకర్యాల లోపం జరగలేదని స్వరణ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

లాల్ బహాదుర్ శాస్త్రి తాష్కెంట్ లో ఆకస్మికంగా అస్వస్థులైనప్పుడు ఆయనకు ఉన్నత వైద్య సౌకర్యం లభింపచేయడం జరిగినదని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్ సభలో చెప్పారు.

మన దేశవైద్యనిపుణులూసోవియట్ వైద్య నిపుణులు కూడా ఆయనకు చికిత్స చేశారని ఆయన చెప్పారు.

గత జనవరి 10వ తేదీన లాల్ బహాదుర్ శాస్త్రి ఆకస్మికంగా అస్వస్థులై మృతి చెందిన విషయంపై లోక్ సభలో ప్రకటన చేసిన అనంతరం సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

శాస్త్రి స్వంత వైద్యుడు డాక్టర్ చుగ్ వద్ద అప్పుడు అత్యవసర పరిస్థితిలో ఉపయోగించే పరికరాలు కూడా ఉన్నాయని ఆయన గట్టిగా చెప్పారు. డాక్టర్ చుగ్ వద్ద అక్సిజన్ కూడా ఉన్నదని ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ వివరించారు.

ముందుగానే సిద్ధం చేసుకువచ్చిన ప్రకటనను విదేశాంగమంత్రి చదవగానే ప్రతిపక్షాల సభ్యులుఉద్రేకంతో ప్రశ్నల వర్షం కురిపించారు.

పరిస్థితిప్రమాదకరమైనప్పుడు ఉపయోగించవలసిన ఆక్సిజన్ మొదలైనవి మన వైద్యుని వద్ద ఎందుకు లేవని, హ్యాట్రోగి అయిన శాస్త్రిని ప్రతిరోజుఎందుకు పరీక్షించలేదనీ శ్రీ హెచ్. వి. కామత్ అడిగారు.

శాస్త్రికి గుండెపోటు వచ్చినప్పుడు ఆయన గదిలోని "బజర్" (పరిచారకులను పిలవడానికి ఉపయోగించేసాధనం) సరిగా పనిచేయలేదా అని శ్రీ యు. యం. త్రివెది (జన) ప్రశ్నించారు

శాస్త్రికి హృద్రోగం ఉన్నదని సోవియట్ అధికారులకు తెలిపారాలని శ్రీ భగవత్ జా అజాద్ (కాం) ప్రశ్నించారు.

బజర్ సరిగాపనిచేస్తున్నప్పటికీ శాస్త్రి దానిని వాడలేదని గది నుండి బయటకువచ్చి తమ సిబ్బందిలో ఒకరినిపిలిచారనీ శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

శాస్త్రిని డాక్టర్ చుగ్ ప్రతి రోజు పరీక్షిస్తూఉండేవారనీ, కొన్ని సందర్భాలలో ఇంకా ఎక్కువసార్లు కూడా పరీక్ష చేస్తూఉండేవారనీ ఆయన అన్నారు

శాస్త్రి స్వంత వైద్యుడే వెంట ఉన్నందువల్ల ఆయన హృద్రోగం గురించి రష్యాకు తెలపవలసిన అవసరం రాలేదని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

శాస్త్రి ఆరోగ్య పరిస్థితిని గురించి డాక్టర్ చుగ్ వివరించారనీ ఆయన చెప్పారు. ఆకస్మికంగా అస్వస్థులై మృతి చెందడానికి పూర్వం శాస్త్రి విశ్రాంతి తీసుకుని తాష్కెంట్ ప్రకటనపై చవాన్, స్వరణ్ సింగ్‌లతో మాట్లాడారు.

జనవరి 10వ తేదీన పూర్తిగా ఆయన కులాసాగానే ఉన్నట్టు కనిపించారు. తాష్కెంట్ ప్రకటనపై సంతకం చేయడానికి పూర్వమూ, అనంతరమూకూడా ఆయన బాధపడలేదు. అర్ధరాత్రితరువాత తరువాత అస్వస్థులై అపస్మారక స్థితిలో ఉండగా తాము శ్రీ చవాన్ ఉత్తరయులూ ఆయన గదిలోకి వెళ్ళినట్టు శ్రీ స్వరణ్ సింగ్ తెలిపారు. ఆయన ప్రాణం నిలపడానికి అప్పటికి డాక్టర్లు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

"ఇన్ ఫర్ట్మేషో శాస్త్రా" అనే వ్యాధివల్లనే శాస్త్రి మరణించి ఉంటారని భావించినట్టు పేర్కొంటూడాక్టర్ చుగ్ మరి ఆరుగురు సోవియట్ వైద్యులూ ఇచ్చిన రిపోర్టునుకూడా ఈ ప్రకటనకు జతపరిచారు.

గుండాలపద్ద దేశీయ వైద్య శిక్షణా కేంద్రం నెలకొల్పాలనిసూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 16

విజయవాడ సమీపంలోఉన్న గుండాలవద్ద దేశీయ వైద్యశిక్షణా కేంద్రాన్ని నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సూచించనున్నదని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శివరామప్రసాద్ నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

దేశీయ వైద్యశిక్షణాకేంద్రం దేశంలో ప్రథమంగా కలకత్తాలో నెలకొల్పబడినదని దక్షిణాది రాష్ట్రాల వైద్యుశిక్షణకై రెండవ కేంద్రం అవసరమని ఈ కేంద్రాన్ని గుండాలలో నెలకొల్పాలని రాష్ట్రప్రభుత్వం సూచించనున్నదని ఆరోగ్యశాఖామంత్రి శ్రీ శివరామప్రసాద్ నేడు అసెంబ్లీలో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు

సమీయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో మంచాల సంఖ్య 4 వందలవరకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినదనీ, ఈ ఆస్పత్రిలో ప్రస్తుతం 3 వందల మంచాలు ఉన్నదనీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో 50 మంచాలు పెంచడం జరుగుతుందనీ ఆరోగ్యశాఖా మంత్రి ప్రకటించారు.

పట్టణ ప్రాంతాల సమాజాభివృద్ధి కార్యక్రమంక్రింద హైదరాబాద్‌లో ఏడైనా ఒక బస్తీలో ప్రయోగాత్మక పథకాన్ని చేపట్టాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ అందవరకు ఈ పథకానికి నిధులు మంజూరు కాలేదనీ, శ్రీ టి. వి. సత్యనారాయణరాజు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మున్సిపల్ పరిపాలన శాఖా మంత్రి శ్రీ చెంచు రామా నాయుడు తెలియజేశారు

ఈ పథకం అమలుకు 67 వేల రూపాయలు వ్యయమవుతుందని అంచనా చేయబడినదనీ ఈ మొత్తంలో సగం కేంద్రం భరిస్తుందనీ శ్రీ చెంచు రామా నాయుడు తెలియజేశారు.

'జ్యోతిర్మయి' వార్షికోత్సవం

విజయవాడ ఫిబ్రవరి 16

'జ్యోతిర్మయి' ప్రథమ వార్షికోత్సవం రేపు సాయంత్రం 6 గంటలకు స్థానిక పాలిటెక్నిక్ కాలేజీలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్రమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు అధ్యక్షత వహిస్తారు. శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి జ్యోతిర్మయి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తారు. సభలో శ్రీ దివాకర్ల వెంకటావధాని ప్రసంగిస్తారు.

18వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా రచయితల సమావేశం జరుగుతుంది దీనికి శ్రీ కిరిచెంటి కృష్ణమూర్తి అధ్యక్షత వహిస్తారు. సమావేశంలో రచయితలు తమ రచనలను చదువుతారు.

ఈ యేడు 94 వేసవి సైన్సు శిబిరాలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 16

ఇండియాలో క్రమంగా విస్తరిల్లుతున్న వేసవి శిక్షణ శిబిర కార్యక్రమం ఈ సంవత్సరం మరింతవిస్తృతమవుతుంది ఈ యేడు శాస్త్ర సాంకేతిక అంశాలపై మొత్తం 106 శిబిరాలు జరుపుతారు. అంతకు ముందు సంవత్సరాలలో వలెనే ఈ యేడు కూడా భారత, అమెరికన్ ప్రభుత్వాల తోడ్పాటుతో ఈశిబిరాలను నడుపుతారు.

ఈ శిబిరాలకు ఈ సంవత్సరం అమెరికా 17 లక్షల డాలర్లు విదేశీ దర్శవ్యం రూపేణా విరాళాలు ఇచ్చింది

ఈ వేసవి శిబిరాలలో హైస్కూళ్ళ కాలేజీల అధ్యాపకులు కాకా ఆధునిక శాస్త్ర విషయాల బోధన పద్ధతులు గురించి ప్రత్యేకంగా తెలుసుకోనుంటారు.

అమెరికా నేవనల్ సైన్స్ ఫౌండేషన్ వారు కొత్తగా రూపొందించిన విధానాల ప్రకారం ఇండియాలో ఈశిబిరాలను నిర్వహిస్తారు శాస్త్రపాంకేతిక విషయాల ఆధునిక బోధనా పద్ధతులు తెలపటానికి అమెరికన్ నిపుణులు ఈ దేశానికి వస్తారు

జీవశాస్త్రం రసాయన, పదార్థ విజ్ఞాన శాస్త్రాలు గణితం, ఇంజనీరింగు శాస్త్రాలతో వంటి అంశాలను బోధించే ఆధునిక పద్ధతులు గురించి ఈ నిపుణులు తెలియచేబుతారు. ఈ సంవత్సర జరిగే 106 శిబిరాలలో ఈ నిపుణులు పాల్గొంటారు.

ఖాదీ సంస్థలకు దుపాటాల చట్టం వర్తించాలని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 16

హైదరాబాదు ఖాదీ సమితి ఉద్యోగులు కొనసాగిస్తున్న ఆందోళన గురించి నేడు అసెంబ్లీలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రస్తావించారు.

సమాజాలు సంస్థల నమోదు విధి చట్టంపై శ్రీ విశ్వేశ్వరరావు ప్రసంగిస్తూ ఈ విషయాన్ని ప్రస్తావించి ఖాదీ సమితి ఉద్యోగుల కోర్కెలను పరిశీలించడానికి సర్వోదయ నాయకులుకూడ శ్రద్ధ తీసుకోవలసిందుకు విచారాన్ని వెల్లడించారు. ఖాదీ సమితి సిబ్బందికి ఇబ్బందులుపర్చడానికి సమితి వ్యవహారాలు సక్రమంగ లేకపోవటమే కారణమన్నారాయన.

దుకాణాలు, సంస్థల చట్టాన్ని ఖాదీ సంస్థల కూడా వర్తింప చేయవలసిందనని శ్రీ విశ్వేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు సవరణ బిల్లులో కల్పించిన మినహాయింపును తొలగించాలని ఆయన అన్నారు.

గుంటూరు యాదవ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాలు

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూర

నిజామాబాద్‌లో వైద్య కళాశాల స్థాపనకు ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్ ఫిబ్రవరి 16

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రం ఇక్కడ నిజామాబాద్ పారిశ్రామిక ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపారు. ఆర్థిక మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి అధ్యక్షతన వహించారు. కమిషనర్ శ్రీ వాగభూషణరావు, మంత్రులకు, వాయకులకు, ఇతర అతిథులకు స్వాగతం చెప్పి నివేదికను చదివారు. స్థానిక జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె.ఆర్. రాజారెడ్డి కూడా మంత్రులకు స్వాగతం చెప్పారు. ఇప్పటివరకు గోల్డు కాండ్లను తీసుకొనినవారి జాబితాను చదివి వినిపించి 21,720 గ్రాముల బంగారం వసూలైందని చెప్పారు. జాతీయ రక్షణనిధికి 3.26 246 రూపాయలు వసూలైనట్లు శ్రీ రాజారెడ్డి వెల్లడించారు. స్థానిక వర్తక సంఘం అధ్యక్షుడు శ్రీ మల్లారాం గుప్త రక్షణనిధికి వర్తక సంఘం తరపున 61 వేల రూపాయలు చెక్కును సమర్పించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ సందర్భంలో ఉపన్యసిస్తూ సాంకేతిక శాస్త్ర వైజ్ఞానిక రంగాలలో మనదేశం వెనుకబడి వుందని, యువకులకు శాస్త్ర వైజ్ఞానిక విద్యను గరపడం మిక్కిలి అవసరమని చెప్పారు. ఆహార ధాన్యాలను మన నవ విదేశాల నుండి దిగుమతి చేసుకోవలసి వచ్చినందుకు ఆయన విమర్శించారు. మన రైతులు కార్యదీక్షతో కృషిచేసి పంటలను అభివృద్ధిపరచి, ఆహార రంగంలో స్వయం సమృద్ధిని సాధించాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు. గ్రామాలలో ఆహార ధాన్యాలు అధికంగా ఉత్పత్తిచేసే సందర్భంలో సమితుల అధ్యక్షులు విస్తరణాధికారులు, గ్రామ స్థాయి కార్యకర్తలు రైతులను ప్రోత్సహించాలని ఆయన తెప్పారు. ధరా భావంవల్ల ప్రభుత్వ శాఖలలో కొందరు అసమర్థులైన అధికారులు ఉన్నందువల్ల రైతులకు ఎరువులు, రుణాలు అందక తోడ్పడ లేకపోవడం జరుగుతూందని కూడా ముఖ్యమంత్రి అంగీకరించారు.

విద్యార్థులకు ముఖ్యమంత్రి ఉద్బోధ

విద్యార్థులను, యువకులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ 180 అడుగుల రూపాయలు వ్యయంతో నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వం ఒక వైద్య కళాశాలను నెలకొల్పుతుందని ప్రకటించారు.

నిజామాబాద్‌లో ఇటీవల సంభవించిన దుస్సంఘటనలకు ముఖ్యమంత్రి విచారం వెలిబుచ్చుతూ బాధలకు గురియైన కుటుంబాలవారికి ఆయన సానుభూతిని ప్రకటించారు. గూండాలవిచ్ఛిన్నకర కార్యకలాపాలను ఆయన నిశితంగా విమర్శిస్తూ ప్రజలు మత సామరస్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

ఇటువంటి ప్రదర్శనములను ఏర్పాటుచేయడం ద్వారా సాంకేతిక విజ్ఞానాభివృద్ధికి దోహదం కలుగుతుందని. మారిన ఉత్పత్తులకు అవిరళమైన ప్రచారం కల్గిస్తుందని ఆర్థిక మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి, డాక్టర్ కె. వి. రెడ్డి, శాసన సభ్యుడు శ్రీ ఎం. రాంగోపాల్ రెడ్డి ఈ సందర్భంలో ప్రసంగించారు.

ప్రకటన

పేరుకు చివర లిమిటెడ్ అనువదము గాని లేక ప్రయివేటు లిమిటెడ్ అనువదములుగాని వేసుకుండ సభ్యుల బాధ్యతలను పరిమితము చేస్తూ దిగువ కనువరచిన కంపెనీల పేర్లకు ఎదురుగా గల వ్యక్తులు చీఫ్ ప్రమోటర్లుగా ఆయా కంపెనీలు రిజిస్టర్ చేసుకొనడానికి తెలియపర్చుటకు మంజూరు చేయవలసినదిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు దరఖాస్తులు పంపడమైనది. 1966 కంపెనీల చట్టంలోని 25 సెక్షన్ క్రిందను 1962 ఆంధ్రప్రదేశ్ జాన్ ప్రైడింగు కంపెనీల దట్టము క్రిందను యిందు మూలముగా నోటీసు యివ్వడమైనది.

1. వీరవాసరావు కొండయ్య చీఫ్ ప్రమోటర్, ది హుమ్‌బాపూర్ విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, హుమ్‌బాపూర్ (Post) లోంప్ తాలూకా నిజామాబాదుజిల్లా.

ఈ కంపెనీ ప్రధాన లక్ష్యములు భారీ అండ్ విలేజ్ యిండస్ట్రీస్ సమర్పోదయ సిద్ధాంతములతో - వెలకొల్పుట ఈ సంస్థల నియమావళి పైన తెలిపిన చిరునామాలో చూచుకొనవచ్చును.

ఏ వ్యక్తికైన సమ్మతి సంస్థ, లేక కార్పొరేషన్ కలుగు యీ విధముగా దరఖాస్తులు పంపుకొనే విషయంలో ఏమైన ఆక్షేపణలు వున్నట్లయితే తాటిని యీ ప్రకటన వెలువడిన తేదీనుండి 30 రోజులలోగా ప్రాత మూలకముగా హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలశాఖ డిప్యూటీ సెక్రటరీగారికి మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ ఫెడరేషన్ బి. బి. 187 హైదరాబాదు చిరునామాలకు తెలియ చేయవలెను.

(R-3627)

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత పైకా. మీ కెట్టి కారణము వల్ల పైకా స్త్రీపురుష సంబంధము లైన గుప్త రోగములు వచ్చిన యెడల 45 సంవత్సరముల అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ కౌహన్ (GOVT. REGD.) గారిని సంప్రదించిన కొత్త యౌవనమును, పుష్టిని పొందగలరు. మీకెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతోపాటు విద్యుత్ యంత్రములతో గూడా చికిత్స జరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి రాత్రి 9.

మేనేజర్,
కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము)
మొఘలాంజాహి రోడ్
మోజాంజాహి మార్కెట్ వద్ద
హైదరాబాద్
(B.A.P.)

గొప్ప ప్రారంభం!

హైకో ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

అమీర్ పేట, లక్ష్మీటాకీస్ వద్ద

పులస్, సిల్కు దుస్తులపై

50 శాతం తగ్గింపు

ఫిబ్రవరి 16 నుంచి 19 వరకు

ఇతర బ్రాంచీలు: మాసాబ్ ట్యాంక్, నీలోఫర్ హాస్పిటల్ రోడ్, పంజగుట్ట

(BAP)

ఇప్పుడు ధారాళంగా లభిస్తోంది

అసలైన

కర్పూరము

5 బిళ్లలుంటే సెల్లాఫోన్ రోల్సులో

తయారు చేసేవారు

పేంథర్ అండ్ అలైడ్ ప్రోడక్ట్స్ లిమిటెడ్

క్లాత్ మార్కెట్, ఢిల్లీ, (ఉ. ప్ర)

స్కూళ్లకు ఇస్తున్న పాలపొడిదుర్వినియోగం

కమ్యూనిస్టు నేతల ఆరోపణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, ఫిబ్రవరి 16

ప్రాథమిక పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకం క్రింద పంపిణీ అవుతున్న ఆహార వస్తువుల దుర్వినియోగాన్ని నిరోధించడంలో ప్రభుత్వం సహకరించవలసిందిగా విద్యామంత్రి శ్రీ వి. బలరామిరెడ్డి నిన్న అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తున్న సందర్భంలో విజ్ఞప్తి చేశారు.

ప్రజలు నిఘా ఉంచినట్లయితే తప్ప ఈ దుర్వ్యవస్థవహారాన్ని నిర్మూలించడం సాధ్యంకాదని మంత్రి అన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుపరచడానికి సమితులు, పంచాయతీల స్థాయిలో స్థానిక కమిటీలు ఏర్పాటుచేయడం జరిగినదని. ఆ కమిటీలు ఆహార వస్తువుల దుర్వినియోగం కాకుండా చూడాలని ఆయనఅన్నారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (కమ్యూ) విజయవాడద్వ 26 బస్తాల పాలపొడి లారీ పట్టుబడిన విషయం ప్రస్తావించారు ఐదు పిల్లలకోసం బహూకరించిన పాలపొడి ఇంత భారీ పరిమాణంలో మార్కెట్లోకి ఎట్లా రాగలిగిందని ఆయన ప్రశ్నించారు.

ఆ పాలపొడి పాఠశాలలకు బహూకరించినదేనని చెప్పడానికి విల్లేదని మంత్రి అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు మంత్రి ప్రకటనపై ఆశ్చర్యంతరం చెప్పారు. మంత్రి ఈ విషయమై జాగ్రత్త వహించి విచారణ జరిపించాలని కోరారు.

పాలపొడి బహూకరణగా పొందుతున్న అనేక ఇతర పైకేటు సంస్థలు కూడా ఉన్నాయని మంత్రి అన్నారు.

జీపు ప్రమాదంలో ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్ల మృతి

బొంబాయి, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

ఈ ఉదయం ఒక జీపు బొంబాయి-ఆగ్రారోడ్డుపైవున్న చిన్నవంతెనగోడను ఢీకొని లోతైనపడిన ప్రమాదంలో జీపులో ప్రయాణిస్తున్న ఇద్దరు పోలీసు కానిస్టేబిళ్లు మృతి చెందారు, మరి ఇద్దరు తీవ్రంగా గాయపడ్డట్టు పోలీసు కార్యాలయానికి వార్త అందింది.

శ్రీనగర్ వెళ్లేవారికి కన్సెషన్ టిక్కెట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

రైళ్ళపైన బస్సుల్లోనూ ప్రయాణం చేసి శ్రీనగరికు వెళ్ళిరావటానికి, నిరుడు ప్రవేశపెట్టిన తక్కువ ఖరీదు రౌండ్ టిక్కెట్లు ఈయేడు కూడాలభ్యపడుతాయి దేశంలో సుమారు ఒక వంద రైల్వే స్టేషన్లలో ఈటిక్కెట్లు. ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు. లభ్యపడుతాయి. కొన్ని తర్వాత ఈ టికెట్లు, మూడు నెలలు అమలులో వుంటాయి.

రైలు ప్రయాణానికి సంబంధించినంత వరకు, ఈటిక్కెట్లు ఖరీదు ఒకటి రెండు తరగతుల విషయంలో. ఏక ప్రయాణపు చార్జీలకు 1 1/3 రెట్లు. మూడో తరగతి విషయంలో ఏక ప్రయాణపు చార్జీలకు ఒకటిన్నర రెట్లు వుంటుంది. పఠాన్‌కోట, శ్రీనగర్‌ల మధ్య రోడ్డు మీద వెళ్లడానికి రూ. 27 తీసుకుంటారు.

1965లో ఇదేకాలంలో ఆదాయం ప్రయాణీకుల సంఖ్య మొదలైన విషయాలు పరిశీలించిన మీదట, ఈ పథకాన్ని పరిస్థితి సమీక్షిస్తారు.

లోక్‌సభనుండి పి. ఎస్. పి. సభ్యుని పంపివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (పి.టి.ఐ)

కూర్చున వలసిందిగా ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ వినకపోవడంవల్ల స్పీకర్ శ్రీ హుకుంసింగ్ నేడు ప్రజా సోషలిస్ట్ పార్టీ సభ్యుడు శ్రీ ప్రియగుప్తాను బైటికి పంపించారు.

తాను చెప్పదలచుకున్న విషయాన్ని పెద్దగా చెబుతూ శ్రీ గుప్తా బైటికి వెళ్ళిపోయారు.

కరువుభత్యం సమస్యపై 'కాల్ అటెన్షన్' నోటీసుపానికి ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి సమాధానం ఇస్తున్న సమయంలో పై సంఘటన జరిగింది.

ప్రజోపయోగ సర్వేనులు

హైదరాబాద్, ఫిబ్రవరి 16

పారిశ్రామిక వివాదాల చట్టంకింద ఆంధ్రప్రదేశ్ గజెట్ లో ప్రకటన ప్రచురితమైన నాటి నుండి అరు నెలల వరకు ఆంధ్రప్రదేశ్‌లోని లామినేషన్ వర్కర్స్ పరిశ్రమను ఇలెక్ట్రిక్ రెసిస్ పరిశ్రమను, ఫెర్రోలిగ్ రెసిస్ పరిశ్రమను, మౌల్డింగ్ పౌడర్ ఉత్పత్తి పరిశ్రమను ప్రజోపయోగ సర్వీసులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటించింది.

బియ్యం సరఫరాపై విదేశాలకు కేంద్ర ఆహారమంత్రి విజ్ఞప్తి

ప్రస్తుత క్లిష్టపరిస్థితిని అధిగమించగలమని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 పి.టి.ఐ

రానున్న కొన్ని నెలలలో ఆహార పరిస్థితి తీవ్రతరమవుతుందని అయితే ఆ పరిస్థితిని దృష్టిలోకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండేటంతగా ఇతర రాష్ట్రాలు ప్రభుత్వాలు కృతనిశ్చయమై ఉన్నాయని ఆహార మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం నేడు పార్లమెంటు సభ్యులకు తెలిపారు.

దేశంలో ఆహారోత్పత్తిని పెంచి నంత మేరకు పెంచడం, విదేశాలనుండి సహాయం పొందడంద్వారా ఈ పరిస్థితి అధిగమించ గలమని విశ్వసిస్తున్నట్టు ఆయన తెప్పారు.

34 దేశాల దౌత్యప్రతినిధులూ, ఎనిమిది అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులూ హాజరైన సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు. ఆహార రంగానికి సంబంధించిన వాస్తవికపరిస్థితిని తెలిపే నిమిత్తం ఈ సమావేశాన్ని ఏర్పాటుచేయడం జరిగింది.

ఇండియాకు ఆహారధాన్యాలు అమ్మవలసినదిగా పరి పండే దేశాలకు ఆయన విజ్ఞప్తిచేశారు.

ఇండియాలోని ఆహార పరిస్థితిని గురించి కొన్ని విదేశాలు పత్రికలలో తీవ్రతలిగించే విధంగా చేస్తున్న ఊహాగానాలను ఆయన ఖండించారు.

కొరత నివారణకు గైకొంటున్న చర్యలను ఆయన వివరించారు.

అధ్యాతన కాలిలో వ్యవసాయ సమృద్ధి సాధించే కృషిలోనూ, ప్రస్తుత పరిస్థితిని అధిగమించే యత్నంలోనూ ఆహార ధాన్యాలు, ఎరువులు మొదలైన వాటిని మిత్రదేశాలు సరఫరాచేస్తే సంతోషమని ఆయన అన్నారు.

తాష్కెంట్ ప్రకటనపై లోక్‌సభలో చర్చ

(1వ పేజీ తరువాయి)

ఉపసంహరణను గూర్చిన ప్రస్తావన లేదని, న్యాయశాఖ మంత్రి శ్రీ జి. ఎస్. పఠక్ రాజ్యాంగ సమస్యపై జరిగిన చర్చ సందర్భంలో అన్నారు. సేనల ఉపసంహరణ జరుగ గలదంటూ ప్రకటించిన ప్రకటన దృష్ట్యా శాంతి సమస్యను లేవదీశానని శ్రీ త్రిపాఠి అన్నారు.

రక్షణ సమస్యలను జాగ్రత్తగా పరిశీలించిన అనంతరమే సేనల ఉపసంహరణపై ఒక నిర్ణయం గైకొనడంజరిగినదని శ్రీ స్వరణ్ సింగ్ తమ ప్రసంగంలో చెప్పారు. భారత-పాక్ దేశాలమధ్య ఉద్రిక్తతను తగ్గించడం మన రక్షణ పాట వానికి మరింత దోహదం చేస్తుందని. రక్షణ మంత్రి, ఆయన సహపోదారులు అభిప్రాయపడ్డారు.

ఉభయ దేశాలు సమస్యల పరిష్కారానికి బలప్రయోగానికి దిగరాదని, ఒక దొంగరి అంతరంగిక వ్యవహారాలలో కల్పించుకోరాదని కాశ్మీర్ లో పోరాట విరమణనిబంధనలను పాటించాలనిఅంగీకరించిన అనంతరంకూడా మనసైన్యాలు యీప్రాంతాలలోఉండాలాఅనే దేనమస్య ఈసూత్రానుఅంగీకరించినతరువాతకూడ సైన్యాలను ఎందుకు ఉపసంహరించుకోకూడదో అర్థంకావడంలేదని ఆయన అన్నారు.

సైన్యాల ఉపసంహరణ విధానాన్ని సైనికాధికారులుకూడా ఆమోదించారంటూ నిర్ణయాన్ని బలపరచిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె.సి. పంత్ ప్రతిపక్ష సభ్యులు సవాలుచేశారు. ఈ సమస్యలోనికి సైనికాధికారులను ఎందుకు రావద్దని వారు అన్నారు.

సేనలను ఉపసంహరించుకోవడం వల్ల భారతదేశం తనపార్శ్వభౌమాధికారాన్ని దత్తం చేస్తున్నదనడం అంతర్జాతీయ న్యాయశాస్త్రాన్ని సరిగా అర్థంచేసుకోకపోవడమేనని మాజీ రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ అన్నారు. భారతదేశ సార్వభౌమాధికారం కేవలం హాజీపీర్ వరకు మాత్రమే కాదని కాశ్మీర్ లోని అంతర్జాతీయ సరిహద్దు వరకు వ్యాపించి ఉన్నదని ఆయన అన్నారు.

తాష్కెంట్ ప్రకటన భారత-పాక్ దేశాల మధ్య హామరప్యానికి, పోరాట విరమణకు, సైనిక ఉపసంహరణకు అవకాశం కల్పించినది. ఇది వరకు ఎప్పుడు చర్చలు జరిగినా బ్రిటన్ అమెరికాల ప్రమేయం ఉండేదని, ఇప్పుడా పరిస్థితి మారిపోయినని ఆయన అన్నారు.

తాష్కెంట్ ప్రకటనద్వారా భారత పాక్ దేశాల మధ్య శాంతి నెలకొనగలదా అని శ్రీ త్రిపాఠి సందేహం వెలిబుచ్చారు. పాకిస్తాన్‌కు భారత దేశంపట్ల తీవ్రమైన ద్వేషభావం ఉన్నదని, యీ ద్వేషాన్ని ప్రేమగా మార్చడం సాధ్యంకాదని ఆయన అన్నారు.

నిర్యుద్ధ సంధి కుదుర్చుకోవడం ద్వారానే భారత ఉప ఖండంలో శాంతి నెలకొన గలదని పి. ఎస్. పి. వర్గం నాయకులు శ్రీ ఎస్. ఎస్. ద్వివేది అన్నారు. అమెరికా బ్రిటన్‌లు సహాయం నిలిపివేసినప్పుడు సోవియట్ యూనియన్ ఒత్తిడితీసుకురావడంవల్లనే శాస్త్రి తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేశారని శ్రీ ఎస్. ఎస్. ద్వివేది అన్నారు.

కమ్యూనిస్టు నాయకులు శ్రీ హరేకృష్ణ ముఖర్జీ మాట్లాడుతూ తాష్కెంట్ ప్రకటనను బలపరచారు.

స్వతంత్రవర్గం తరపున మాట్లాడుతూ దీనివల్ల ఉపఖండంలో శాంతి స్థాపనకు అవకాశం కలిగినదని శ్రీ పి. కె. దేవ్ అన్నారు.

తాష్కెంట్ ప్రకటనను పూర్తిగా బలపరుస్తూ కొన్ని తీర్మానాలను, వ్యతిరేకిస్తూ కొన్ని తీర్మానాలను, కొన్ని అంశాలను మాత్రమే వ్యతిరేకిస్తూ మరికొన్ని తీర్మానాలను సభ్యులు ప్రవేశపెట్టారు.

మార్చి 2వ తేదీకి ముందే కేరళలో రేషన్ పెంచవచ్చు

త్రివేండ్రమ్, ఫిబ్రవరి 16 యుఎన్ఐ

కేరళలో ప్రతిరోజుకూ తలవారీ బియ్యం రేషన్ కోటాను 180 గ్రాములకు పునర్నిర్ధారించడం మార్చి 20 వ తేదీ దాటదని, తులోపలే ప్రారంభం కావడంకూడా అసంభవంకాదని. కేరళ గవర్నర్ పలపోదారు శ్రీ ఎన్.ఎన్. రాఘవాచారి చేరు ఇక్కడ చెప్పారు.

శ్రీ రాఘవాచారి ఢిల్లీనుండి తిరిగి రాగానే పత్రికాప్రతినిధులతో ప్రసంగిస్తూ, ఇది సహజంగా బియ్యంలభించే అవకాశాలపైన, మార్చి నెలకు చేరవలసిన సరఫరాలపైన ఆధారపడి వుంటుందన్నారు.

ఫిబ్రవరినెలకు సంబంధించినంత వరకు మొత్తం 64 వేల టన్నులు సరఫరా చేయడానికి హామీని పొందినట్టు గవర్నరు పలపోదారు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ 19 వేల టన్నులు, మద్రాస్ 30వేల టన్నులు, బీహార్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలుతలా 6 వేలటన్నులు, కేరళ రవాణాలభ్యతా 16 వేల టన్నులు సరఫరాఅరిగేవర్తమానపై 64 వేల టన్నుల బియ్యం ఇక్కడికి చేరుతాయి.

అంతేగాక ఒరిస్సా సరఫరా చేయవలసిన 16 వేల టన్నులు బియ్యం కూడా ఈనెలలో ఇక్కడికి చేరుతుందని ఆయన చెప్పారు.

కేరళకు బియ్యం సరఫరాచేసితోడ్పడడానికి పెక్కు రాష్ట్రాలు ముందడుగు వేశాయని శ్రీ రాఘవాచారి పేర్కొంటూ, ఇప్పుడు పంజాబ్ 10వేల టన్నులు ఇచ్చిందని పెల్లడించారు. ఈ సరుకులో 6వేల టన్నులు నూకలు ఉన్నాయి. ఇడ్లీ, మొదలైన తిను బండారములను తయారు చేయడానికి నూకలు ఉపయోగపడతాయి.

రేషన్ కోటాను హెచ్చించడానికి రెండు వారాలకు సరిపోయే బియ్యం దీనితోపాటు ప్రతివారం కోటా ప్రకారం ఎప్పటికప్పుడు పంపిణీ చేయడానికి తగిన సరుకు వుండడం అవసరమని శ్రీ రాఘవాచారి సూచించారు. బియ్యం రేషన్ కోటాను హెచ్చించడానికి, మార్చినెల 20 వ తేదిని దాటవలసిన అవసరం వుండదని ఆయనకు నమ్మకం ఉన్నప్పటికీ, వచ్చిన తేదీకి రేషన్ హెచ్చింపు జరుగుతుందని ఆయన నిర్ధారించి చెప్పలేదు.

ఒరిస్సా నుండి రవాణాచేసేబియ్యం, కేరళకు వస్తూందని ఆయన ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

రేషన్ కోటాను 160 గ్రాములకు హెచ్చించడానికి వారానికి దాదాపు 18 వేల టన్నులు బియ్యం ఇక్కడికి రవాణా కావలసి వుంటుంది.

ఈ నెల 16 వ తేదీవాటికి రాష్ట్రంలో మొత్తం 60.658 టన్నులు సరుకు ఉన్నట్టు అధికార వర్గాలలో జరిపిన దర్యాప్తుల వల్ల తెలుస్తూంది. ఈ సరుకులో 25.906 టన్నులు లోకువర్తకుల వద్ద, 17.091 టన్నులు ఆహార ధాన్యాల కార్పొరేషన్‌వద్ద వుంది. ఇదిగాక 8 వేల 10 రోజులకు సరిపోయే సరుకు చిల్లర వర్తకులవద్ద. గోడౌన్‌లలో వుంది.

కొచ్చిన్ రేవుగత రెండురోజులనుండి 6 వేల టన్నులు బర్మాబియ్యం కొనివచ్చిన నౌకనుండి సరుకు తరలించుట జరుగుతున్నదని అధికారులు తెలిపారు. మరి రెండురోజులలో 10 వేల టన్నుల బియ్యంతో మరొక నౌక ఎత్తు అరబ్ రిపబ్లిక్ నుండి ఇక్కడికి చేరుతుంది ప్రస్తుతం అమలులో ఉన్న 140 గ్రాముల రేషన్ కోటాప్రకారం ప్రస్తుతపునరుకువాలుగు రోజులకు మాత్రమే సరిపోతుంది.

ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం పెంచుతూ త్వరలో ప్రకటన

సీతారామరెడ్డి ఆశాభావం

హైదరాబాద్, ఫిబ్రవరి 16

రాష్ట్ర కాబినెట్ మండలి సభ్యులు శ్రీ ఎ. సీతారామరెడ్డి ఒక పత్రికా ప్రకటన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం పెంచే విషయంలో ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం గైకొనగలదని ఆశాభావం ప్రకటించారు.

ఈ నెల 21 వ తేదీన రాష్ట్ర బడ్జెట్ సమర్పించేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యాన్ని పారుగు రాష్ట్రాలలోని కరువు భత్యం స్థాయికి పెంచుతూ ఒక ప్రకటన చేయవచ్చునని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు శ్రీ రెడ్డి అన్నారు.

జీవన వ్యయ సూచీ పెరుగుదల దృష్ట్యా పరిశీలించినట్లే ప్రభుత్వోద్యోగుల కోర్కెలు న్యాయం సమంజసమైనదేనని కూడా ఆయన అన్నారు.

ప్రారంభోత్సవం!

2 వ అఖిలభారత పారిశ్రామిక, వ్యవసాయక ప్రదర్శనను

కర్నూలు పట్టణంలో

1966 ఫిబ్రవరి 20 వ తేదీ రాత్రి 7 గంటలకు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి

గౌ॥ డి. ఎస్. సదాలక్ష్మిగారు

ప్రారంభోత్సవం చేస్తారని స్టాల్ హోల్డర్లకు ప్రజలకు తెలియజేయడానికి సంతోషిస్తున్నాము

నిర్వాహకులు:

ఇండియన్ ఓవర్‌సీస్ ఎగ్జిబిషన్స్ లి., హైదరాబాద్

(BAP)



ఆకాశవాణి

శుక్రవారం 18-2-1966

హైదరాబాద్-ఎ

406.4 మి (740 కిలోహెర్ట్జ్)

ఉ 6-30 వందేమాతరం. కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని: చంద్రశేఖర అష్టకం 4-55 సూక్తిముక్తావళి 7.00 తెలుగులో వార్తలు 7-15 అరిగో వ్యాగతగీతి పాడు ము: 7-30 గాంధీ మార్గము (విజయవాడ నుండి కేంద్రం) 7-45 ఆలీ హుస్సేన్ బృందం: శివాయ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 సంకీర్తన 8-30 ఎస్. ఎం. శ్రీనివాస్: వేణువు 9-00 వాతావరణ సూచన: ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి కేంద్రం) 1-00 వనితావాణి (విజయవాడ నుండి కేంద్రం) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన 2-01 చిత్ర సంగీత 2-10 ఉర్దూలో వార్తలు 2-20 గంగూబాయ్ హంగల్ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం 5-50 పద్య పఠనం 6-00 ఆంగ్లములో వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్ నగరము మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశాలు 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు విశ్రామ సంగీతం 7-30 జయభేరి (మద్రాసు నుండి కేంద్రం) 7-45 సంగీత కచేరి (విజయవాడ నుండి కేంద్రం) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 సాహిత్య సదస్సు (హైదరాబాద్ నుండి కేంద్రం) 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన. రేపటి కార్యక్రమాలు. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

265.5 మి (1130 కిలోహెర్ట్జ్)

విశాఖపట్నం

322.6 మి (930 కిలోహెర్ట్జ్)

సా॥ 6-30 నుండి రా॥ 9-30 వరకు

89.42 మి (3365 కిలోహెర్ట్జ్) (హైదరాబాద్ నగరము మాత్రమే)

ఉ 7-30 హైదరాబాద్ [illegible] (ప్రసార సమాప్తి)

(ప్రసారము తరువాయి)

30.12 మి 4990 కిలోహెర్ట్జ్

9-00 హైదరాబాద్ ఎ వరె 9-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

42.02 మి (7140 కిలోహెర్ట్జ్) (హైదరాబాద్ మాత్రమే)

12-30 హైదరాబాద్ ఎ వరె 2-10 గానానంద 2-30 ప్రసార సమాప్తి.

60.12 మి 4990 కిలోహెర్ట్జ్

సా॥ 6-30 హైదరాబాద్ ఎ వరె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వరె 9-30 హైదరాబాద్ ఎ వరె 9-45 శివరాత్రి మహోత్సవం పాత్రికధ విజయవాడ నుండి కేంద్రం 10-30 హైదరాబాద్ ఎ వరె 10-35 వాతావరణ సూచన, చేటిశాస్త్రం. ఆనగ ఆనగ ప్రసార సమాప్తి. ఆనగరాణమా.

విజయవాడ

357.1 మి (840 కిలోహెర్ట్జ్)

ఉ 6-30 వందేమాతరం, భక్తి గీతం, ప్రసార నిశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని: (హైదరాబాద్ నుండి కేంద్రం) 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 వాద్య సంగీతం 7-20 గాంధీ మార్గము 7-45 శివస్తుతి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ ఎ వరె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము ఫిల్మ్ సంగీతం, "అలం" నాటిక 1-00 వనితావాణి. 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-30 స్థానిక ప్రకటనలు 6-35 పద్య పఠనం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశాలు (హైదరాబాద్ నుండి కేంద్రం) 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి (హైదరాబాద్ నుండి కేంద్రం) 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు 7-30 జయభేరి రూపకం (తెలుగు) మద్రాసునుండి కేంద్రం 7-45 అన్నవరపు రామస్వామి: 8-00 ఆంగ్లములో వార్తలు 8-25 విశ్రామ సంగీతం 8-30 సాహిత్యసదస్సు సంచికా కార్యక్రమం (హైదరాబాద్ నుండి కేంద్రం) 9-45 శివరాత్రి మహోత్సవం పాత్రికధ విజయవాడ 10-30 వార్తలు 10-35 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి. ఆనగరాణమా.

Printed by K. R. Parthabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press 16 Sarojini Devi Road Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal M.B.E. Editor: Gora Sastry.